



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 317 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు మంగళవారం 22 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 317 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE TUE 22 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## ఈ రంగంలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులే మన టార్గెట్

- 'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0'పై సమీక్ష
- అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ఐటీ కంపెనీలకు మూడు రీజియన్లు అనుకూలం



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో, ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నూతనంగా రూపొందించిన 'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0'పై సోమవారం నాడు సచివాలయంలో సమీక్ష నిర్వహించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రాయలసీమలోని శ్రీసిటీ, హిందూపూర్, కొప్పర్తి వంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నాయని, ఈ ప్రాంతాలకు పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 2025-30 మధ్య ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు సంబంధించిన 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆయన నిర్దేశించారు.

**'మేడ్ ఇన్ ఇండియా' లక్ష్యాలు నెరవేరేలా నూతన పాలసీ**

అధికారులు వివరించిన వివరాల ప్రకారం, దేశీయంగా ఎలక్ట్రానిక్స్ పరికరాల దిగుమతులు తగ్గించి, ఉత్పత్తిని పెంచడం, ఎగుమతులను ప్రోత్సహించడమే లక్ష్యంగా నూతన విధానానికి రూపకల్పన చేశారు. గత ఏడాది దేశంలో 70 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్ సర్క్యూట్ బోర్డులు దిగుమతి అయ్యాయని, ఈ రంగంలో భారీ డిమాండ్ ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల రంగంలో 'ఆత్మ నిర్భర్' మరియు 'మేడ్ ఇన్ ఇండియా' లక్ష్యాలు నెరవేరాలని సూచించారు.

## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం...

### 'జీరో ఫేర్ టిక్కెట్ల'పై సీఎం చంద్రబాబు ఆదేశం



- గత ఎన్నికల వేళ హామీ ఇచ్చిన కూటమి
- మహిళలకు వెసులబాటు కలిగించనున్న పథకం
- సమీక్ష చేపట్టిన సీఎం చంద్రబాబు

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకం ఆగస్టు 15 నుంచి అమలు కానుంది. ఈ పథకంలో భాగంగా మహిళలకు 'జీరో ఫేర్ టిక్కెట్' జారీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఈ జీరో ఫేర్ టిక్కెట్‌లో ప్రయాణికుల ప్రయాణ వివరాలు,

వివరాలు 2లో..

## మేము జన సమీకరణ చేయలేదు



- పోలీసు విచారణకు హాజరైన విడదల రజని
- జనం గుండెల్లో జగన్ ఉన్నారని వ్యాఖ్య
- జగన్ కోసం ప్రజలు వారంతట వారే వస్తున్నారన్న రజని

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించిన కేసులో మాజీ మంత్రి విడదల రజని ఈరోజు సత్తెనపల్లి పోలీసుల

వివరాలు 2లో..

## రేవంత్ 46 సార్లు ఢిల్లీకి వస్తే ప్రధానిని కలిశారు కానీ, రాహుల్ అపాయింట్‌మెంట్ దక్కలేదు

- ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు ఎప్పుడు సమయం కోరినా ఇచ్చారన్న ఎన్ రామచందర్ రావు
- సొంత పార్టీ సీఎంకు రాహుల్ గాంధీ ఎందుకు సమయం ఇవ్వడం లేదని నిలదీత
- బీజేపీ మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమన్న తెలంగాణ బీజేపీ అధినేత



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 46 సార్లు ఢిల్లీకి వచ్చినా కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ లభించలేదని, కానీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులను మాత్రం కలిశారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అన్నారు. ప్రధాని, కేంద్ర మంత్రులు ఆయన ఎప్పుడు కోరినా సమయం ఇచ్చారని గుర్తు చేశారు. కానీ సొంత పార్టీ ముఖ్యమంత్రికి రాహుల్ గాంధీ ఎందుకు సమయం ఇవ్వడం లేదో చెప్పాలని ప్రశ్నించారు.ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీజేపీ మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చడం కేంద్రం బాధ్యత అని చెబుతున్నారని, లీగల్ ఒపీనియన్ లేకుండా ఆర్డినెన్స్ ఎలా

వివరాలు 2లో..

## జగన్ దురాగతాలను లోక్ సభలో బట్టబయలు చేస్తాం

- లిక్కర్ స్కామ్ పై లోక్ సభలో చర్చిస్తామన్న కృష్ణదేవరాయలు
- మిథున్ రెడ్డిని సిట్ విచారిస్తోందని వ్యాఖ్య
- ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందన్న ఎంపీ



పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కామ్ విచారణను సిట్ వేగవంతం చేసింది. మరోవైపు ఈ స్కామ్ పై లోక్ సభలో చర్చిస్తామని టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు తెలిపారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడు తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హ యాంలో జగన్ చేసిన దురాగతాలను బట్టబయలు చేస్తామని చెప్పారు. లిక్కర్ స్కామ్ లో వైసీపీ ఎంపీ

వివరాలు 2లో..

## అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన పేర్ని నాని!



- రప్పా రప్పా కాదు... రాత్రికి రాత్రి చేసేయాలన్న పేర్ని నాని
- రాష్ట్ర వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు
- ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణను రేపటికి వాయిదా వేసిన హైకోర్టు

పెన్ పవర్ డెస్క్:వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని ఈనెల 8న పామర్రులో చేసిన వ్యాఖ్యలు కలకలం సృష్టించాయి. రప్పా రప్పా అని చెప్పడం కాదు...

వివరాలు 2లో..

## సభలో నాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదు

- ప్రారంభమైన పార్లమెంటు వర్షాకాల సమావేశాలు
- ప్రతిపక్షాల హక్కులను కాలరాస్తున్నారన్న రాహుల్
- ఎన్డీయే ప్రభుత్వం వారికి అనుకూలమైన విధానాలను సృష్టించుకుంటోందని మండిపాటు



పెన్ పవర్ డెస్క్: కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేతనైన తనకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు. సభలో అధికార పక్ష సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వంలోని మంత్రులకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చి... తనకు మాత్రం తమ అభిప్రాయాలను తెలియజేసే అవకాశం ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతగా మాట్లాడే హక్కు తనకు ఉన్నప్పటికీ... మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వకపోవడం

వివరాలు 2లో..

## ఈడీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- రాజకీయ పోరాటం చేయొద్దని హితవు
- అది అధికార దుర్వినియోగమేనని ఆగ్రహం
- కర్ణాటక హైకోర్టు తీర్పుపై పిటిషన్ ను తోసిపుచ్చిన సుప్రీం ధర్మాసనం

వివరాలు 2లో..



పెన్ పవర్ డెస్క్:సూర్ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (ముడా) భూముల అక్రమ కేటాయింపుల కేసులో దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు సోమవారం తోసిపుచ్చింది. ఈ కేసుకు సంబంధించి కర్ణాటక హైకోర్టు తీర్పును ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.

## ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్..



- తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపిన జగదీప్ ధన్‌ఖడ్
- ఆరోగ్య కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు వెల్లడి
- తక్షణమే అమల్లోకి రాజీనామా

పెన్ పవర్ డెస్క్:భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్య రీతిలో తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్య కారణాలను చూపుతూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించిన రాజీనామా లేఖలో పేర్కొన్నారు.

వివరాలు 2లో..

## మిథున్ రెడ్డి మాస్టర్ మైండ్ అయితే... ప్రధాన లబ్ధిదారుడు జగనే

- ఏపీ లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి అరెస్ట్
- రూ.3,500 కోట్లు దోచుకున్నారన్న యనమల
- రికవరీ చట్టం అమలు చేయాలని సూచన



పెన్ పవర్ డెస్క్:ఏపీ లిక్కర్ స్కాంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టయిన నేపథ్యంలో టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు స్పందించారు. ఈ లిక్కర్ స్కాంలో జగన్ రూ.3,500 కోట్లు దోచుకున్నాడని ఆరోపించారు. ఈ స్కాంలో మిథున్ రెడ్డి మాస్టర్ మైండ్ అయితే... జగన్ ప్రధాన లబ్దిదారుడు అని యనమల స్పష్టం చేశారు. లిక్కర్ స్కాంలో దోచుకున్న సొమ్మును రాబట్టేందుకు రికవరీ చట్టాన్ని అమలు చేయాలని, లేదా మరో చట్టం తీసుకురావాలని అన్నారు. లిక్కర్ స్కాం కేసును కక్షపూరిత కేసు అని వైసీపీ నేతలు అంటున్నారని, నేరం నుంచి తప్పించుకునేందుకు వారు అలా అంటున్నారని విమర్శించారు. కుంభకోణాలకు పాల్పడిన వారిని ప్రజాకోర్టులోకి తీసుకురావాలని అన్నారు.

## ఎడిటర్ వ్యూ

# అరెస్ట్ తోనే విజయమా?

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు కక్ష సాధింపులకు కేరాఫ్ అడ్రస్ లుగా మారాయి. గతంలో ఎన్నడూ లేని పరిస్థితులు ఇప్పుడు నెలకొన్నాయి. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును యాభై రెండు రోజుల పాటు జైలులో ఉంచారు. స్కిల్ డెవలెప్ మెంట్ స్కామ్ కేసులో చంద్రబాబును నంద్యాల పర్యటనలో ఉండగా అరెస్ట్ చేసి రాజమండ్రి జైలులో ఉంచారు. నాడు చంద్రబాబు అరెస్ట్ తోనే సానుభూతి పెల్లుబుకింది. ఏడు పదులు దాటిన వయసులో చంద్రబాబును అరెస్ట్ చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు నాడు వ్యతిరేకించారు. దాని పర్యవసానమే గత ఎన్నికల్లో వైసీపీ కేవలం పదకొండు సీట్లకే పరిమితమయింది. అమలు చేసిన సంక్షేమ పథకాలు కూడా అక్కరకు రాకుండా పోయాయి.

**కామన్ గా మారిపోవడంతో...**

ఇప్పుడు రాజకీయాల్లో అవినీతి కామన్ అయిపోయింది. అదే సమయంలో సానుభూతి మాత్రం పుష్కలంగా ఉంది. గత ప్రభుత్వంలో అనేక కేసులతో జైలుకు వెళ్లిన అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ధూళిపాళ్ల నరేంద్రతో పాటు అందరూ మొన్నటి ఎన్నికల్లో గెలుపొందడాన్ని ఎవరూ మరిచిపోలేరు. అవినీతి చేస్తే జైలుకు వెళ్లడం అన్నది ఒకరకంగా కామన్ అయిపోయింది. జైలుకు వెళ్లి వస్తే మాత్రం అవినీతిని పక్కన పెట్టి ప్రజలు సానుభూతితో ఓట్ల వర్షం కురిపించడం మామూలుగా మారిపోయింది. గతంలో ఇలాంటి పరిస్థితులు ఉండేవి కావు. 2019 ఎన్నికల్లోనూ జగన్ లక్ష కోట్ల అవినీతి చేశారంటూ చంద్రబాబు, టీడీపీ పదే పదే ప్రచారం చేసినా గెలుపును ఆపలేకపోయారు.

**అరెస్టయిన వైసీపీ నేతలు...**

ఇప్పుడు టీడీపీ వంతు వచ్చేసింది. వరసబెట్టి వైసీపీ నేతలు అరెస్టవుతున్నారు. నందిగం సురేష్, పోసాని కృష్ణమురళి, వల్లభనేని వంశీ, కాకాణి గోవర్థన్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మిథున్ రెడ్డి ఇలా అందరూ వివిధ కేసుల్లో జైలుకు వెళ్లి వచ్చారు. వీరిపైన కూడా సానుభూతి పొంగిపొరలుతుందని గ్యారంటీగా చెప్పొచ్చు. ఇప్పటికే కక్ష సాధింపు చర్యలతో రాజకీయ కక్షలతో అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారన్న ప్రచారాన్ని వైసీపీ జోరుగా చేస్తుంది. ప్రజలు కూడా ఆ ప్రచారానికి కనెక్ట్ అవుతున్నారు. అంటే జైలుకు వెళ్లిన నేతలపై క్రమంగా జనంలో సానుభూతి పెరుగుతుందని ఖచ్చితంగా అంచనా వేయవచ్చు. అధికారంలో ఉన్న ఏ పార్టీ అయినా చట్ట తన పని తాను చేసుకుపోతుందన్న కామన్ డైలాగులు ఎన్నికల సమయంలో పనిచేసే అవకాశలుండవన్న విశ్లేషణలు వస్తున్నాయి.

**జగన్ అరెస్ట్ కావాలంటూ...**

ఇక మద్యం కుంభకోణం కేసులో వైసీపీ అధినేత వైఎస్ జగన్ కూడా జైలుకు వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి. వైసీపీ నేతలు కూడా కోరుకుంటున్నదదే. మహా అయితే జైలుకు వెళితే రెండు నుంచి మూడు నెలలకు మించి లోపల ఉండమని, బయటకు వచ్చిన తర్వాత ఖచ్చితంగా జనంలోకి వెళ్లడానికి ఒక దారి దొరుకుతుందన్న భావన వైసీపీ నేతల్లో వ్యక్తమవుతుంది. నాడు టీడీపీ నేతలు కానీ, నేడు వైసీపీ నేతలు కాని ఎన్ని కేసులుంటే అంత రాజకీయంగా మంచిదన్న వాతావరణం ఏర్పడింది. అధికారంలో ఉన్న ప్రతి పార్టీ కూడా జైలుకు వెళ్లివచ్చినంత మాత్రాన గెలిచే అవకాశం ఉండదన్న అతి విశ్వాసాన్ని నాడు వైసీపీ, నేడు టీడీపీ ప్రదర్శిస్తున్నాయి. మరి వచ్చే ఎన్నికల నాటికి ఏం జరుగుతుందో చూడాలి.

## ఈ రంగంలో 100 బిలియన్ డాలర్ల

# పెట్టుబడులే మన టార్గెట్

- మొదటి పేజీ తరువాయి

అంతర్జాతీయ స్థాయి డిమాండ్‌ను తీర్చేందుకు వీలుగా ఏపీలో భారీస్థాయిలో ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టాలని, ఉత్పత్తి చేసిన పరికరాలకు బ్రాండ్‌ను సృష్టించడం కీలకమని ఆయన అన్నారు. ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ విస్తృత ఉత్పత్తికి ఆస్కారం ఇచ్చేలా చూడాలని, పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఉత్పత్తికి అనువైన ఎకో సిస్టంను కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో భూమి లభ్యత కొరత తీవ్రంగా ఉన్నందున, ఏపీలో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ పరిశ్రమలు స్థాపించేందుకు అనుకూల ప్రాంతాలు ఉన్నాయని, ఇది రాష్ట్రానికి సానుకూల అంశమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తిరుపతి సమీపంలోని శ్రీసిటీ, కర్నూలు సమీపంలో ఓర్వకల్లు, కొప్పర్తి, హిందూపూర్ వంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటుకు అనువుగా ఉన్నాయని ఆయన పునరుద్ఘాటించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని, ప్రతీ ఇంటికీ ఓ పారిశ్రామికవేత్త ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు.

**ఐటీ కంపెనీలకు మూడు రీజియన్లు అనుకూలం**

ఇక ఐటీ రంగం విషయానికి వస్తే, విశాఖ, అమరావతి, తిరుపతి నగరాల్లో ఐటీ కంపెనీల ఏర్పాటుకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాంతాల్లో 500 ఐటీ కంపెనీలకు కేటాయించడం ద్వారా ఒకేసారి ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖలో ఐటీ, ఐటీఈఎస్ సంస్థలతో పాటు లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకూ మాన్యుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చని తెలిపారు. ఈ ప్రాంతాల్లో కో-వర్కింగ్ స్పేస్‌లను కూడా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. విశాఖ, విజయవాడలతో పాటు రాష్ట్రంలోని మిగతా నగరాల్లోనూ ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం నైపుణ్యం పోర్టల్‌తో ఇతర పోర్టల్స్‌ను కూడా ఇంటిగ్రేట్ చేయాలని ఆదేశించారు. భవిష్యత్ అవసరాలకు తగినట్టుగా యువతకు నైపుణ్యాలను పెంచాల్సి ఉందన్నారు. అలాగే, విద్యా రంగంలోనూ కొత్త పాఠ్యాంశాలను జోడించాలని సీఎం సూచించారు. తద్వారా రాష్ట్రంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు లభ్యం అయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. నాలెడ్జ్ ఎకానమీలో ఏపీ నంబర్ వన్‌గా ఉండాలన్నదే తన లక్ష్యమని సీఎం పునరుద్ఘాటించారు.

# ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్..

- మొదటి పేజీ తరువాయి

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ) ప్రకారం ఈ రాజీనామా తక్షణమే అమలులోకి వస్తుంది. ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడానికి మరియు వైద్య సలహాను పాటించడానికి తాను తక్షణమే రాజీనామా చేస్తున్నట్లు జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా లేఖలో వెల్లడించారు. స్థిరమైన మద్దతు మరియు సహకారం అందించారంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, మంత్రివర్గ సభ్యులకు వారి అమూల్యమైన సహకారం మరియు మద్దతు పట్ల ధన్‌ఖడ్ ధన్యవాదాలు తెలిపారు. తన పదవీ కాలంలో చాలా నేర్చుకున్నానని, పార్లమెంటు సభ్యుల నుంచి తనకు లభించిన ఆప్యాయత, నమ్మకం మరియు ప్రేమను ఎప్పటికీ గుర్తుంచుకుంటానని ఆయన అన్నారు. తన పదవీ కాలంలో భారతదేశ ఆర్థిక పురోగతి, అభివృద్ధిని చూసినందుకు ధన్‌ఖడ్ గర్వంగా ఉన్నట్లు పేర్కొన్నారు. "భారత్ ప్రపంచ ఖ్యాతి, అద్భుతమైన విజయాలతో నేను గర్వపడుతున్నాను. దేశం ఉజ్వల భవిష్యత్తుపై నాకు గట్టి నమ్మకం ఉంది" అని ఆయన తన వీడ్కోలు సందేశంలో తెలిపారు.

జగదీప్ ధన్‌ఖడ్ 2022 ఆగస్టు 11 నుంచి భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు అందుకున్నారు. రాజ్యసభ ఛైర్మన్‌గా సేవలు అందించారు. అంతకుముందు, ఆయన 2019 నుంచి 2022 వరకు పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా కూడా పనిచేశారు. తన రాజీనామాకు ముందు, ఆయన పార్లమెంటు వర్షాకాల సమావేశాలను రాజ్యసభ ఛైర్మన్‌గా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా, రాజకీయ విభేదాలను పక్కనపెట్టి, ఆరోగ్యకరమైన చర్చలు జరపాలని ఆయన రాజకీయ పక్షాలను కోరారు.

# ఈడీపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి

ఈ పిటిషన్ ను పరిశీలించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్ ల ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. భూముల అక్రమ కేటాయింపుల వ్యవహారంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్య బీఎం పార్వతి, రాష్ట్ర మంత్రి సురేశ్ లకు జారీ చేసిన సమన్లను హైకోర్టు కొట్టివేసిందని ఈడీ గుర్తుచేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఈడీ దాఖలు చేసిన పిటిషన్ ను పరిశీలిస్తూ.. ఈ వ్యవహారంలో ఈడీ రాజకీయ పోరాటం చేస్తోందని సుప్రీం ధర్మాసనం విమర్శించింది. ఇది ముమ్మాటికీ అధికార దుర్వినియోగం కిందకే వస్తుందని

వ్యాఖ్యానించింది. పిటిషన్ పరిగణనలోకి తీసుకోవడంలేదని స్పష్టం చేసింది. ఈడీని రాజకీయ పోరాటాలకు ఎందుకు ఉపయోగిస్తున్నారంటూ న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ కేసు విచారణకు స్వీకరించడంపై సీజేఐ బెంచ్ అయిష్టత వ్యక్తం చేసింది.

# మేము జన సమీకరణ చేయలేదు

- మొదటి పేజీ తరువాయి

ఎదుట విచారణకు హాజరయ్యారు. విచారణ అనంతరం రజని మాట్లాడుతూ... జగన్ పర్యటనకు జన సమీకరణ చేశామని కేసులు పెట్టారని తెలిపారు. తాము జన సమీకరణ చేయలేదని... జగన్ పర్యటకు వస్తున్నారని తెలిసి ప్రజలు వారంతట వారే తరలి వస్తున్నారని చెప్పారు. జనం గుండెల్లో జగన్ ఉన్నారని... ప్రత్యేకంగా జన సేకరణ చేయాల్సిన అవసరం లేదని అన్నారు. జగన్ పర్యటనకు అనేక ఆంక్షలు పెట్టారని రజని అన్నారు. పోలీసుల ద్వారా పర్యటనను అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. చంద్రబాబు పాలనలో మోసపోయామని జగన్ కు ప్రజలు చెబుతున్నారని అన్నారు.

ఏడాది కాలంగా వైసీపీ నేతలను, కార్యకర్తలను వేధిస్తున్నారని విమర్శించారు. మిథున్ రెడ్డిపై కూడా తప్పుడు కేసు పెట్టి అరెస్ట్ చేశారని మండిపడ్డారు. జగన్ చుట్టూ ఉన్న వారందరినీ అరెస్ట్ చేయాలని చూస్తున్నారని విమర్శించారు.

# ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం...

- మొదటి పేజీ తరువాయి

ఉచిత ప్రయాణం వల్ల వారికి ఆదా అయిన మొత్తం, మరియు ప్రభుత్వం 100 శాతం రాయితీని ఇస్తుందనే వివరాలను స్పష్టంగా పొందుపరచాలని సూచించారు. దీనివల్ల రాష్ట్రంలోని మహిళా ప్రయాణికులందరికీ తాము ఎంత లబ్ధి పొందారనే విషయం సులభంగా తెలుస్తుందని అన్నారు. ఇందుకోసం అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాల అమలు, వాటి ఆర్థిక భారంపై కూడా అధికారులతో చర్చించారు. ఈ పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 15 నుంచి సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు.

**ఆర్టీసీని లాభాల బాట పట్టించాలి: ముఖ్యమంత్రి**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు నేపథ్యంలో ఆర్టీసీకి ఆర్థిక భారం తగ్గించి, సంస్థను లాభాల బాట పట్టించే మార్గాలపై కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. ఆదాయ మార్గాలను పెంపొందించడం, నిర్వహణ వ్యయాన్ని తగ్గించుకోవడం ద్వారా సంస్థను లాభసాటిగా మార్చాలని సూచించారు. లాభాల ఆర్జన కోసం ఎలాంటి విధానాలు తీసుకురావాలి అనే దానిపై కార్యాచరణ రూపొందించాలని కోరారు.

**ఇకపై ఏసీ ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు ప్రాధాన్యత**

రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. ప్రస్తుతం ఉన్న బస్సులను కూడా ఎలక్ట్రికల్ బస్సులుగా మార్చడం ద్వారా నిర్వహణ వ్యయం తగ్గుతుందని అన్నారు. ఈ బస్సులకు అవసరమయ్యే విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలని కూడా సూచించారు. రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ డిపోల్లోనూ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ చర్యల ద్వారా ఆర్టీసీ స్వయంసమృద్ధి సాధించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## జగన్ దురాగతాలను లోక్ సభలో బట్టబయలు చేస్తాం

- మొదటి పేజీ తరువాయి

మిథున్ రెడ్డిని సిట్ విచారిస్తోందని తెలిపారు. పార్లమెంట్ లో రైతు సమస్యలు, పంట గిట్టుబాటు ధరలపై కూడా చర్చిస్తామని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.

## అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన పేర్ని నాని!

- మొదటి పేజీ తరువాయి

రాత్రికి రాత్రి చేసేయాలంటూ ఆయన చేసిన వ్యాఖ్యలతో దుమారం రేగింది. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఆయన వ్యాఖ్యానించారని ఆరోపిస్తూ రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఆయనపై కేసులు నమోదయ్యాయి. తనను అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నాయనే ఆలోచనతో ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఆయన విన్నపాన్ని తోసిపుచ్చిన హైకోర్టు తదుపరి విచారణను రేపటికి (జులై 22) వాయిదా వేసింది. ఈ క్రమంలో పేర్ని నాని అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్టు తెలుస్తోంది. పేర్ని నాని కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. రేపటి హైకోర్టు విచారణ అనంతరం ఆయన వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## రేవంత్ 46 సార్లు ఢిల్లీకి వస్తే ప్రధానిని కలిశారు కానీ, రాహుల్ అపాయింట్‌మెంట్ దక్కలేదు

- మొదటి పేజీ తరువాయి

తీసుకువచ్చారని నిలదీశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని అన్నారు. అసాధ్యమని తెలిసినప్పటికీ బిల్లు తీసుకురావడం సరికాదని అన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం బిల్లు తీసుకువచ్చారని ఆరోపించారు. రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై, బీజేపీపై నిందలు వేస్తే సహించేది లేదని అన్నారు. ముస్లింలకు ఇచ్చిన 10 శాతం రిజర్వేషన్ తొలగించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే సుప్రీంకోర్టు కూడా అనుమతించదని రామచందర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్టీని ఎలా నడపాలనే విషయమై పెద్దల మార్గదర్శనం తీసుకునేందుకు తాను ఢిల్లీ వచ్చానని ఆయన వెల్లడించారు.

## సభలో నాకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదు

- మొదటి పేజీ తరువాయి

ప్రతిపక్షాల హక్కులను కాలరాయడమేనని రాహుల్ అన్నారు. లోక్ సభలో చర్చ ప్రారంభమైన వెంటనే ప్రధాని మోదీ వెళ్లిపోయారని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం అన్ని విషయల్లో వారికి అనుకూలమైన కొత్త విధానాలను సృష్టించుకుంటోందని విమర్శించారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఆపరేషన్ సిందూర్ తో పాటు, పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్ సభలో విపక్ష పార్టీల సభ్యులు ఆందోళనకు దిగారు. విపక్ష పార్టీలు ఆందోళనను విరమించాలని లోక్ సభ స్పీకర్ పలుమార్లు విన్నవించినప్పటికీ వారు పట్టించుకోలేదు. దీంతో, స్పీకర్ సభను కాసేపు వాయిదా వేశారు.

## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం...

- మొదటి పేజీ తరువాయి

ఉచిత ప్రయాణం వల్ల వారికి ఆదా అయిన మొత్తం, మరియు ప్రభుత్వం 100 శాతం రాయితీని ఇస్తుందనే వివరాలను స్పష్టంగా పొందుపరచాలని సూచించారు. దీనివల్ల రాష్ట్రంలోని మహిళా ప్రయాణికులందరికీ తాము ఎంత లబ్ధి పొందారనే విషయం సులభంగా తెలుస్తుందని అన్నారు. ఇందుకోసం అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాల అమలు, వాటి ఆర్థిక భారంపై కూడా అధికారులతో చర్చించారు. ఈ పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 15 నుంచి సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు.

**ఆర్టీసీని లాభాల బాట పట్టించాలి: ముఖ్యమంత్రి**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు నేపథ్యంలో ఆర్టీసీకి ఆర్థిక భారం తగ్గించి, సంస్థను లాభాల బాట పట్టించే మార్గాలపై కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. ఆదాయ మార్గాలను పెంపొందించడం, నిర్వహణ వ్యయాన్ని తగ్గించుకోవడం ద్వారా సంస్థను లాభసాటిగా మార్చాలని సూచించారు. లాభాల ఆర్జన కోసం ఎలాంటి విధానాలు తీసుకురావాలి అనే దానిపై కార్యాచరణ రూపొందించాలని కోరారు.

**ఇకపై ఏసీ ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు ప్రాధాన్యత**

రాష్ట్రంలో ఇకపై ఏసీ ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. ప్రస్తుతం ఉన్న బస్సులను కూడా ఎలక్ట్రికల్ బస్సులుగా మార్చడం ద్వారా నిర్వహణ వ్యయం తగ్గుతుందని అన్నారు. ఈ బస్సులకు అవసరమయ్యే విద్యుత్‌ను సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలని కూడా సూచించారు. రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ డిపోల్లోనూ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసే అంశంపై అధ్యయనం చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ చర్యల ద్వారా ఆర్టీసీ స్వయంసమృద్ధి సాధించవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

పెన్ పవర్ ప్రకాశం

# నిర్దేశించిన గడువులోపు అర్జీలు పరిష్కరించాలి

## – జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 21**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నిర్దేశించిన గడువులోపు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని మీకోసం సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తోపాటు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఎస్.డి.సీ లు వర కుమార్, శ్రీధర్ రెడ్డి, జాన్సన్, పార్ధసారధి, కుమార్ లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీ కోసం కార్యక్రమం నకు సంబంధించి ఆన్ లైన్ లో వచ్చే అర్జీలను సంబంధిత శాఖల హెచ్.ఓ.డిలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అర్జీదారులకు నిర్ణీత గడువు లోగా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. రీ ఓపెన్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా తెల్లరాయి తరలింపు

## అటవీ, రెవిన్యూ భూముల్లో తవ్వకాలు

## గుంటుపల్లి పంచాయతీ గుట్టగా తరలింపు

**పీసీ పల్లి పెన్ పవర్ జూలై 21**

మండలంలోని గుంటుపల్లి పంచాయతీలోని తురకపల్లి అటవీ ప్రాంతంలో తెల్లరాయిని అక్రమార్కులు యదేచ్ఛగా తరలిస్తున్నారు. గుర్తుతెలియని కొందరు వ్యక్తులు ఎక్స్కవేటర్ సహాయంతో రాత్రులు తవ్వకాలు జరిపి లారీల సహాయంతో యదేచ్ఛగా తెల్లరాయిని తరలించేస్తున్నారు. ఈ తెల్ల బంగారానికి మార్కెట్లో మంచి గిరాకీ ఉండటంతో అక్రమార్కులు ఎంచక్కా అటవీ రెవెన్యూ భూములను ఎంచుకోని ఇష్టానుసారంగా తవ్వకాలు జరిపి భారీగా తన్నులు కొద్ది తరలింపు చేసి లక్షల గడిస్తున్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అటవీ భూముల్లో రాత్రులు నల్లమందు తో బ్లాస్టింగ్లు జరుపుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. ఇదంతా అధికారులకు తెలిసే జరుగుతుందని విమర్శలు బలంగానే వినిపిస్తున్నాయి. గ్రామస్తులు కొందరు తెల్లరాయిని తరలిస్తున్న ప్రదేశానికి వెళ్లి అక్రమార్కులను అడిగితే అధికార పార్టీకి చెందిన బడా నాయకుల పేర్లు చెప్పి బెదిరిస్తున్నారని చెబుతున్నారు. దీంతో పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు కూడా ఆ ప్రదేశానికి వెళ్లి మౌనం వహిస్తున్నట్లు చెబుతున్నారు.

పూర్తి వివరాలతో మళ్ళీ రేపటి సంచికలో...





# రాజుపాలెం గ్రామానికి చెందిన షేక్ ఖాదర్బాషాకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి



**కొమరోలు పెన్ పవర్ జూలై 21**

తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందిన కొమరోలు మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన షేక్ ఖాదర్ బాషా కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కును సోమవారం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అందజేశారు. తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన ఖాదర్ భాషా కు సహాయం అందజేయాలని కోరుతూ ఖాదర్ భాషా కుటుంబ సభ్యులు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి, విన్నవించారు. ఆ మేరకు ఆయన ముఖ్యమంత్రి కార్యాలయానికి దరఖాస్తును పంపిస్తూ సిఫారసు చేశారు. ఆమేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును సోమవారం ఖాదర్ భాషా తోపాటు ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. దీనితో ఖాదర్ బాషా ఆయన కుటుంబ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు .ఆ కార్యక్రమంలో కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొమరోలు సహకార సంఘం చైర్మన్ ముత్తుముల సంజీవరెడ్డి , కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్ హసీనా, కొమరోలు మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో ఇ.ఎస్.ఐ. హాస్పిటల్స్ పనితీరుపై మాగుంట ప్రశ్న



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 21**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇ.ఎస్.ఐ. వైద్యశాలలు, పనిచేయుచున్న ఉద్యోగులు, నిర్మాణంలోని వైద్యశాలలు, నిధులు, సిబ్బంది, రోగులు, స్థాయి పెంపుతో నవీకరణ గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నను లేవనెత్తారు. కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభ కరండ్లాజే సమాదానమిస్తూ ప్రస్తుతం రాష్ట్రంలో కాకినాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, తిరుపతి, విజయవాడ పట్టణాలలో ఇ.ఎస్.ఐ. వైద్యశాలలు పనిచేయుచున్నాయని, గుంటూరు, కర్నూలు, శ్రీకాకుళం, శ్రీ సిటీ నెల్లూరు పట్టణాలలో వైద్యశాలకు స్థలాల కేటాయింపు దశలో వున్నాయని, నిర్మాణ పనులు అప్పగించబడినవని, విజయనగరం, విశాఖపట్నం, అత్యుతాపురం పట్టణాలలో నిర్మాణాలు వివిధ దశలలో వున్నాయని తెలిపారు. ఈ వైద్యశాలలో లబ్దిదారులకు సరిపడా అన్ని సదుపాయాలు, వైద్య సేవలు అందించుటకు నిధులు రాష్ట్రాలకు విడుదల చేయబడుచున్నవని, గత ఐదు సంవత్సరాలలో కేంద్రం మరియు రాష్ట్రాల వాటా కింద్ర 973 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. కాకినాడ, విశాఖపట్నం, తిరుపతి, రాజమహేంద్రవరం, విజయవాడ పట్టణాలలోని వైద్యశాలలకు సంబంధించి 800 పోస్టులు మంజూరు కాగా, 273 బర్తీ అయ్యాయని , 527 ఖాళీగా వున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని ఇ.ఎస్.ఐ. వైద్యశాలలలోని అన్ని పరికరాల పనితీరుపై ఆంధ్రప్రదేశ్ వైద్య శాఖ నియమించిన నిపుణుల కమిటీ అందించిన సిఫార్సులపై పంపిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించినదని కేంద్ర మంత్రి తెలియజేశారు.

# పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



**పీసీపల్లి పెన్ పవర్ జూలై 21**

పిల్లలు తమ భవిష్యత్‌ని దృష్టిలో ఉంచుకుని చెడు అలవాట్లకు, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని ఎస్సై జి కోటయ్య తెలిపారు. సోమవారం స్థానిక పెద్ద చెర్లోపల్లి బస్టాండ్ సెంటర్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని చెడు అలవాట్లకు మరియు చెడు స్నేహాలకు దూరంగా ఉంచుతూ తమ పిల్లలను మంచి భవిష్యత్తు కొరకు తీర్చిదిద్దాలని కోరారు . ఎవరైనా అనుమానిత వ్యక్తులు మీ గ్రామాల్లో తిరుగుతున్నారని మీకు సమాచారం ఉంటే వెంటనే ఆ సమాచారాన్ని పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**– మంత్రి గొట్టిపాటి – 4.50 కోట్లతో నిర్మించిన సబ్ స్టేషన్ ప్రారంభం**

**– 11 కోట్లతో నిర్మించనున్న వివిధ విద్యుత్ పనులకు భూమిపూజ**

**– పాల్గొన్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన రావు, బి.ఎన్.విజయ్ కుమార్**









**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 21**

ప్రజలకు నాణ్యమైన విద్యుత్, రైతులకు 9 గంటల విద్యుత్ అందించడంతో పాటు విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్న దని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఒంగోలు నగర పరిధిలోని వెంకటేశ్వరకాలనీ నందు 4.50 కోట్లతో నిర్మించిన సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం కార్యక్రమం, ఒంగోలు నగరంలోని మంగమూరు రోడ్డు జంక్షన్ నందు 11 కోట్లతో నిర్మించునున్న వివిధ విద్యుత్ పనులకు భూమిపూజ, ఒంగోలు నగరంలోని భాగ్యనగర్ నందు 4.50 కోట్లతో నూతనంగా నిర్మించునున్న సబ్ స్టేషన్ కు సోమవారం ఉదయం రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు, ఎస్ ఎన్ పాడు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, బిన్ విజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాలతో కలిసి ప్రారంభోత్సం, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, సబ్ స్టేషన్లు నిర్మాణం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగం, చుట్టుపక్కల ప్రాంతాల్లలో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. నిరంతర త్రీ ఫేస్ విద్యుత్ సరఫరాతో ఒంగోలు నగర పరిధిలో ఇకపై అర్థాంతరంగా పవర్ ట్రిప్ కావడం, లోవోల్టేజ్ కారణంగా ప్రజలు నష్టపోయే పరిస్థితులు తలెత్తవన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలకు పింఛన్ పెంపు, తల్లికి వందనం, దీపం పథకం అమలు వంటి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ సబ్ స్టేషన్ పూర్తయితే సమీపంలో ఉన్న ప్రాంతాలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని చెప్పారు. నగరపరిధిలోని గ్రామాలకు నిరవధిక విద్యుత్ సరఫరా లభిస్తుందని, ఇది ప్రజలకు, రైతులకు ఎంతగానో ఉపయోగమని పేర్కొన్నారు. అలాగే కేవలం రైతులకు మాత్రమే కాకుండా, భవిష్యత్తులో పారిశ్రామిక అభివృద్ధికి కీలకమైన మౌలిక సదుపాయంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, విద్యుత్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాకినేని హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

### 6 రోజు ర్యాలీ, మానవహారం



గిద్దలూరు పెన్ పవర్ జూలై 21

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని చేస్తున్న రాష్ట్ర వ్యాప్తి నిరవధిక సమ్మె ఆరవ రోజుకు చేరింది . సోమవారం నాడు గిద్దలూరు మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ చేసి అనంతరం మానవహారంనిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో చెత్త నిలిచిపోయిందని దుర్వాసన కొడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా కార్మికుల పట్ల వివక్ష చూపుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడుతున్న పారిశుధ్యం పైన ప్రజల పట్ల చిన్నచూపుతో ఉందన్నారు. సమస్య పరిష్కరించకపోతే సమ్మెను ఇంకా ఉధృతంగా కొనసాగిస్తామని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం మురళి కార్యదర్శి డి రంగయ్య ఇంజనీరింగ్ కార్మిక సంఘం నాయకులు పి మస్తాన్ రెడ్డి, కమిటీ సభ్యులు కె బాలయ్య పి రవికుమార్ ,సుబ్బమ్మ చెన్నమ్మ, పి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర వీఆర్ఏల సంఘం

### ప్రధాన కార్యదర్శి ఓర్సు ఆంజనేయులు



గిద్దలూరు పెన్ పవర్ జులై 2

గిద్దలూరు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని ఈరోజు రాష్ట్ర వీఆర్ఏల సంఘం ప్రధాన కార్యదర్శి ఓర్సు ఆంజనేయులు వీఆర్వో ల సంఘం మండల నాయకులు సూర ఈశ్వర్ రెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్యే అశోకరెడ్డి ని సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా రాష్ట్రం లో వీఆర్వో లు వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఒక వినతిపత్రం సమర్పించారు వీఆర్ఏల సమస్యల పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకొని వెళ్లి మాకు న్యాయం చేయాలని రాష్ట్ర వీఆర్ఏ అసోసియేషన్ తరపున కోరారు. తమ సమస్యలను ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు .త్వరలో మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో గిద్దలూరు మండలం అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసులు శంకుల అల్లూరయ్య విక్టర్ హిమంబి , సాగర్ పాములేటి ,మాబు, దుర్గా జ్యోతి భూలక్ష్మి వీఆర్ఏలు పాల్గొనడం జరిగింది.

## ఉచిత కంటి వైద్య శిరానికి అనూహ్య స్పందన





గిద్దలూరు పెన్ పవర్ జూలై 21

గిద్దలూరు పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో సోమవారం నంద్యాల శాంతిరామ్ సూపర్ స్పెషాలిటీ వైద్య శాల సౌజన్యం తో నిర్వహించిన ఉచితకంటి వైద్య శిబిరానికి అనుహ్యస్పందన కలిగింది. 100 మందికి పైగా కంటి పరిక్షలు నిర్వహించారు. వారిలో 20మందికి కంటి ఆపరేషన్లు అవసరమని వైద్యులు తేల్చి వారిని వైద్యశాల ప్రత్యేక వాహనాల్లో నంద్యాల శాంతిరామ్ వైద్య శాలకు తరలించారు. కంటి వైద్యపరిక్షలను డాక్టర్ ఐశ్వర్య , మురళి కృష్ణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి రవీంద్రనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎమ్ భాస్కర్ రెడ్డి,కోశాధికారి ఎమ్ ఏ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క ఏడాదిలో నియోజకవర్గంలోని337 మందికి మూడు కోట్ల నలబై లక్షల నాలుగు

# వేల ఏడు వందలరూపాయల ముఖ్యమంత్రి సహాయనిది పంపిణీ

ప్రస్తుతం 51 మందికి రూ.30,35,797-లు పంపిణీ -ఆనారోగ్యంతో బాధపడే వారికీ, ఆపన్న హస్తం.. ముఖ్యమంత్రి సహాయనిధి.

గత వైఎస్సార్ సీపీ హయాంలో ఒక్క పైసా ముఖ్యమంత్రి సహాయనిది లేదు

ప్రజలు ,లబ్ధిదారులు నాటికి, నేటికి బేరీజు వేసుకోండి -ప్రతి ఒక్కరికి కార్పొరేట్ వైద్యం అందించటమే చంద్రబాబు, కూటమి లక్ష్యం







గిద్దలూరు పెన్ పవర్ జూలై 21

గిద్దలూరు నియోజకవర్గంలో ఒక్క ఏడాదిలో ఈరోజువరకు 337 మందికి 3,40,04,758/లు ముఖ్యమంత్రి సహాయనిది క్రింద నిధులు మంజూరు చేయించి , కార్పొరేట్ వైద్యం పొందేలా చేశామని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గత వైఎస్సార్ సీపీ హయాంలో ముఖ్యమంత్రి సహాయనిది నుండి ఒక్క పైసా వచ్చిన దాఖలాలు లేవన్నారు ప్రతి వ్యక్తికి కార్పోరేట్ వైద్యం అందించాలన్నదే కూటమి ప్రభుత్వం , చంద్రన్న లక్ష్యమన్నారు ఆరోగ్య ఆంధ్రా గా ఏపీని మార్చటమే సంకల్పం అన్నారు. నాటి వైఎస్సార్ సీపీ పాలనకు నేటి కూటమి పాలనకు ప్రజలు , లబ్ధిదారులు బేరీజు వేసుకోవాలన్నారు. ఒక్క కూటమి ప్రభుత్వం లోనే అది సాధ్యం అన్నారు. నాడు ప్రజలను ప్రజాపాలనను గాలికి వదిలేసి దోచుకుని దాచుకోవటం లోనే తలము నలయ్యారని అశోక్ రెడ్డి ఎద్దేవాచేశారు.ప్రస్తుతం నియోజకవర్గంలోని 51 మందికి రూ. 30,35,797- లు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణినిఎమ్మెల్యే ముత్తుముల చేశారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోమవారం ఉదయం నియోజకవర్గంలో ఆనారోగ్యంతో బాధపడుతున్న 51 మందికీ మంజూరు అయిన, రూ, 30,35,797ల ముఖ్యమంత్రి సహాయ నిధి, చెక్కులను పంపిణీ చేశాస్రు అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనారోగ్యంతో బాధపడే వారికీ ముఖ్యమంత్రి సహాయనిధి ఒక ఆపన్న హస్తం అని, పేదలకు నాణ్యమైన వైద్యం అందించటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రస్తుతం పట్టణాల్లోని కార్పొరేట్ హాస్పిటల్స్ లో పేదవారు నాణ్యమైన వైద్యం పొందవచ్చునని, వారికీ అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందచేస్తున్నామన్నారు.అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అనేకమంది పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారని వారికీ అండగా నిలవాలన్నదే చంద్రన్న కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందన్నారు. ఇప్పటి వరకు గిద్దలూరు నియోజకవర్గంలోని 337 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 3,40,04,758-00 లు అందచేయటం జరిగిందన్నారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు.

## రసాయనిక ఎరువులతో రైతుకు లాభం - జిల్లా కలెక్టర్





కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 21

రసాయనిక ఎరువుల వాడకం తగ్గిస్తే రైతులకు సాగు ఖర్చులు తగ్గుతాయని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. బయో ఫెర్టిలైజర్స్, జీవ ఎరువుల వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించే లక్ష్యంతో ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్టాల్ ను సోమవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ తో కలిసి ఆమె ప్రారంభించారు. బయో ఫెర్టిలైజర్స్, జీవ ఎరువుల వాడకం వల్ల కలిగే ప్రయోజనాల గురించి జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ, రసాయనిక ఎరువుల వాడకం వల్ల పర్యావరణానికి ఎంతో ముప్పు కలుగుతోందన్నారు. బయో ఫెర్టిలైజర్స్ వాడకం వల్ల నేల సారం మెరుగుపడుతుందున్నారు. రైతులకు సాగు ఖర్చు తగ్గుతుందన్నారు. ఈ విషయాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ స్టాల్ ఏర్పాటు చేశామన్నారు. రైతులకు అవసరమైన బయో ఫెర్టిలైజర్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా బయో ఫెర్టిలైజర్స్, జీవ ఎరువులు తయారు చేసే దొర్నాలకు చెందిన రైతు ఈదర శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, కషాయాలు, ఇతర ప్రకృతి ఆధారిత ఉత్పత్తుల వల్ల రైతులకు సాగు ఖర్చు గణనీయంగా తగ్గుతుందన్నారు. ఉత్పత్తి కూడా పెరుగుతుందన్నారు.

## రైతుకు టోకరా వేసిన సచివాలయ ఉద్యోగి

### - జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు - మీ కోసం కార్యక్రమంకు 68 ఫిర్యాదులు





క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 21

దర్శి మండలంలోని ఒక సచివాలయం సిబ్బంది తాను సబ్సిడీ కింద వ్యవసాయ పనిముట్లు ఇప్పిస్తానంటూ అద్దంకి మండలానికి చెందిన ఒక రైతు వద్ద నుండి రూ.3,80,000/- డబ్బులు తీసుకోని పనిముట్లు కానీ, డబ్బులు ఇవ్వటం లేదని రైతు ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రజా సమస్యల పరిష్కార వేదిక"(మీకోసం) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 68 ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.

**ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని....**

ఒంగోలుకు చెందిన బంగారు షాప్ యజమానుడు తన షాపులో పనిచేస్తున్న అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన గుమస్తా నమ్మకంగా నమ్మిస్తూ , తను మోసం చేయాలని ఉద్దేశంతో షాపులో ఉన్న బంగారం అమ్ముకొని అవసరాల కోసం వాడుకున్నాడని, లెక్కలు సరిగ్గా చూపక మోసం చేశాడని ఫిర్యాదు చేశారు. తన కుటుంబ అవసరాల నిమిత్తం ఒంగోలుకు చెందిన ఒక మహిళ రూ.1,50,000/- అప్పుగా తీసుకొని తిరిగి చెల్లించేటప్పుడు చెల్లని చెక్కు ఇచ్చి మోసం చేసిందని, అడుగుతుంటే బెదిరిస్తున్నట్లు ఒంగోలు, గోపాలనగరానికి చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎస్సీ/ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, డిటిసి ఇన్స్పెక్టర్ షమీముల్లా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## పొదిలిలో వెంకటేశ్వరరావు, రమణారెడ్డిలకు ఘన సన్మానం

పొదిలి, పెన్ పవర్, జూలై 21

రాష్ట్ర వైఎస్సార్ సిపి కార్యదర్శులుగా నియమితులైన కెవి రమణారెడ్డి, వై వెంకటేశ్వరరావు లకు పొదిలిలో ఘన సన్మానం జరిగింది సోమవారం నాడు వారిని వైకాపా నాయకులు ఘనంగా సన్మానించారు ఇటీవల వైసిపి అధిష్టానం ప్రకటించిన మేరకు రమణారెడ్డి, వెంకటేశ్వరరావు లకు రాష్ట్రస్థాయి కార్యదర్శులుగా పదవులు లభించాయి సందర్భాన్ని పురస్కరించుకొని వైకాపా నాయకులు వారికి శాలువలు, పూలదండలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు రమణారెడ్డి, వెంకటేశ్వరరావు లను సత్కరించిన వారిలో పొదిలి నగర పంచాయతీ విభాగపు వైసీపీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, నాయకు లు గొలమారి చెన్నారెడ్డి, కే వెంకట సుబ్బారెడ్డి, జి శ్రీనివాసులు, ముల్లా జాకీర్, మహేష్,



నరసింహారావు తదితరులు ఉన్నారు.

## కరపత్రం ఆవిష్కరణ



కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 21

ఒంగోలు కర్నూల్ రోడ్ లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవస్థానంలో కడప జిల్లా కందిమల్లాయపల్లె గ్రామం బ్రహ్మంగారిమఠంలో శ్రీ ఈశ్వరి మాత దివ్య మందిర పునః నిర్మాణం చేస్తున్నట్లు మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర శివకుమార స్వాములు వారు తెలిపారు. ఈ నేపథ్యంలో ఒంగోలు బ్రహ్మంగారిమఠంలో నిర్మాణానికి సంబంధించి విధివిధానాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర శివకుమార స్వాముల వారు మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠంలో పరమేశ్వరి స్వరూపిణి శ్రీ ఈశ్వరి మహాదేవి మఠాన్ని నూతనంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్మాణానికి అమ్మవారి భక్తులు విరివిగా ధన రూపేనా వస్తు రూపేనా సహకరించి శ్రీ ఈశ్వరి మహాదేవి దివ్య మందిర నిర్మాణానికి పాత్రులై ఈశ్వరి మాత ఆశీస్సులు పొందవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన శాశ్వత ధర్మకర్తలు పేలప్రోలు రామకృష్ణ పరమహంస (బిర్లా), బ్రహ్మానందం దేవస్థాన ప్రధాన అర్చకులు ఇంకొల్లు మధుసూదనచార్యులు, కొండూరు విశ్వసేన్, గోనుగుంట మోహనకృష్ణ, శేషాచారి వీరబ్రహ్మం, శ్రీగిరి ప్రదిక్షిణ సేవా సమితి అధ్యక్షులు రాఘవరెడ్డి, అన్నదాన సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కమ్యూనికేషన్ విభాగ ఇన్స్పెక్టర్ గా మనోహర్



క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 21

కర్నూలు జిల్లా కమ్యూనికేషన్ విభాగం నుండి ఇన్స్పెక్టర్ కె. మనోహర్ ప్రకాశం జిల్లా కమ్యూనికేషన్ విభాగానికి బదిలీ అయ్యారు. కమ్యూనికేషన్ విభాగంలో రిపోర్ట్ చేసిన అనంతరం, సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఐద్వా ఒంగోలు నగర అధ్యక్ష కార్యదర్శులుగా బి గోవిందమ్మ జి ఆదిలక్ష్మి ఎన్నిక

కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 21

ఐద్వా ఒంగోలు నగర అధ్యక్ష కార్యదర్శులుగా బి గోవిందమ్మ జి ఆదిలక్ష్మి ఎన్నికయ్యారు. నగర కమిటీ సభ్యులుగా కే రాజేశ్వరి, జి కళ్యాణి, బి. రాజ్యలక్ష్మి, బి ప్రేమలత, డి మధురవాణి, కె విజయలక్ష్మి, యు రాజ్యలక్ష్మి, కె రాణి, ఎస్ కే మొబినా,తదితరులు ఎన్నికయ్యారు. నగరంలో ప్రజలపై వేస్తున్న కరెంటు చార్జీలు , స్మార్ట్ మీటర్లు భారాలను ఉపసంహరించాలని ' నగరంలో జరుగుతున్న దొంగతనాలు అరికట్టాలని, మహిళాపై జరుగుతున్న దాడులను నివారించాలని, ఒంటరి మహిళలకు వితంతు పెన్షన్లు ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. శివారు కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

# మాటల ప్రభుత్వం కాదు... చేతల ప్రభుత్వం






**ప్రజా సమస్యల పరిష్కార దిశగా కూటమి పాలన**

**వైసీపీ పాలకులకు ప్రశ్నించే అర్హత లేదు**

**అవినీతికి పాల్పడిన వారి నీతి వాక్యాలు వల్లెవేస్తున్నారు**

**వైఎస్సార్ సీపీ నాడు పచ్చి అబద్ధాలతో అధికారంలోకి వచ్చారు**

**అధికార బలంతో దోచుకున్నారు , దాచుకున్నారు**

**సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి.**

**గిద్దలూరు పెన్ పవర్ జులై21**

ఎన్డీయే కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చెప్పిన ప్రతీ హామీని నెరవేర్చి చూపించే చేతల ప్రభుత్వమని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం గిద్దలూరు మండలంలోని ఆదిమూర్తిపల్లె, ఉయ్యాలవాడ గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే గ్రామంలో ఇంటింటికి తిరిగి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. మహిళలతో మాట్లాడి గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు, గ్రామంలో పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తేగా వాటిని తక్షణమే పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. ఉయ్యాలవాడ గ్రామంలో రూ. 10 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ పాలకులు రాష్ట్రంలో అరాచకం సృష్టించటం తప్ప, చేసిందేమి లేదని, బటన్ నొక్కటం తప్ప, తట్ట మట్టి పోసి ఒక గుంతను అయిన పూడ్చారా అని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను నయవంచన చేశారన్నారు. వైసీపీ పాలకులకు ప్రశ్నించే అరత లేదని, గత ఐదేళ్లలో వారు చేసిన అరాచకానికి ప్రజలు గడిచిన ఎన్నికల్లో బుద్ధి చెప్పిన వారిలో మార్పు రాలేదన్నారు. నాడు ప్రజలకు పచ్చి అబద్ధాలు చెప్పి అధికారం చేగిచ్చుకొని అధికారం అడ్డు పెట్టుకొని వేల కోట్ల రూపాయలు దోచుకుని , దాచుకున్నారని దుయ్యబట్టారు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కూటమి లక్ష్యమన్నారు. ఏడాదిలోనే పలు సంక్షేమ పథకాలను అమలుచేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు సంక్షోభం లో కూడా అభివృద్ధి, సంక్షేమం చేసిచూపించామన్నారు. వైఎస్సార్ సీపీ పారిశ్రామిక రంగాన్ని కుదేలు చేయగా కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చి ఎందరికో ఉపాధి కల్పిస్తుందన్నారు. మనకు మేలుచేసే ప్రభుత్వాన్ని గుర్తుపెట్టుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు విట్టా రాజా రమేష్, మాజీ సర్పంచ్ చెన్నబోయిన రామకృష్ణ, విట్టా ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు మండ్ల శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, సొసైటీ బ్యాంకు చైర్మన్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, సర్పంచులు కడియం శేషగిరి, కర్నాటి రామసుబ్బారెడ్డి, ఆవుల రాజగోపాల్, సొసైటీ బ్యాంకు డైరెక్టర్లు బద్రి గోపాల్ రెడ్డి, ఎస్. ప్రతాప్ రెడ్డి, మండల నాయకులు నంది శ్రీను, దప్పిలి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచులు బోధనబోయిన గోపాలకృష్ణ, మందగిరి రంగస్వామి, రామలింగస్వామి, మండల ప్రధాన కార్యదర్శి కొండూరి నరసింహులు, మండల స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు దారుణం

### వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్



**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ జులై 21**

రాష్ట్రంలోని సమస్యల నుంచి ప్రజల దృష్టిని పక్కదారి మళ్లించేందుకే కూటమి సర్కార్ వైసీపీ నేతల అక్రమ అరెస్ట్ లు చేస్తోందని వైసీపీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శించారు.వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని ఈ సర్కార్ అక్రమంగా అరెస్ట్ చేసిందని ఆయన తీవ్రంగా ఖండించారు. అక్రమ అరెస్ట్ లతో వైసీపీని అడ్డుకోలేరని, ఎన్నికలు ఎపుడొచ్చినా విజయం తమ పార్టీదేనని ఆయన స్పష్టంచేశారు. ఈ అక్రమ అరెస్ట్ ల పట్ల రాష్ట్ర ప్రజలు కూడా తీవ్ర ఆగ్రహంతోవున్నారని, ఎన్నికల సమయంలో జవాబిచ్చేందుకు వారు సిద్దమవుతున్నారని పేర్కొన్నారు. అక్రమ అరెస్ట్ లు ఆపి ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల పై రాష్ట్ర సమస్యలపై దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ అమలుపై ప్రజలు ప్రశ్నించ కూడదని బావించిన కూటమి సర్కార్ వారి దృష్టిని మళ్లించేందుకు వైసీపీ నేతల అక్రమ అరెస్ట్ లు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజలు ఎంతో విజ్ఞలని, కూటమి సర్కార్ ఏం చేస్తోందో వారికి తెలుసన్నారు. ఇప్పటికైనా అక్రమ అరెస్ట్ లు ఆపి ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి సర్కార్ ముందుకెళ్తే బాగుంటుందని ఆయన హితవు పలికారు.

## ఎఫ్ ఆర్ ఎస్ యాప్ రద్దు చేయాలి

### ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్- సిఐటియు



**గిద్దలూరు పెన్ పవర్ జులై 21**

గిద్దలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం దగ్గర అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేసి అనంతరం ఐసిడిఎస్ సిడిపిఓ జ్యోతి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు డి స్వర్ణ , ఏమున్నా మాట్లాడుతూ ఎఫ్ ఆర్ ఎస్ యాప్ తోటి గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలకు ఆహారం ఇచ్చేటువంటి ఫేస్ యాప్ చేయడంలో సర్వర్ సైట్ సక్రమంగా పనిచేయకపోవడంతో ఓటీపీలు సక్రమంగా రాకపోవడంతో లబ్ధిదారులు కేంద్రాలకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారని పాత పద్ధతిలో మాన్యువల్ రూపంలో లబ్ధిదారులకు సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ద్వారా అంగన్వాడి వర్కర్లకు పనివారం పెరిగిందని దీనిద్వారా వర్కర్లు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు విజయ, రవణమ్మ, నాగలక్ష్మి, మల్లీశ్వరి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 3న జరగనున్న ఏపీటీఎఫ్ కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయండి




**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 21**

సి ఎస్ పురం మండలంలోని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపిటీ ఎఫ్) శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 3 న నూతన మండల కౌన్సిల్ సమావేశం వద్దేపాలెం పాఠశాల లో జరుగుతుందనీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ సి ఎస్ పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు జె ఎస్ ఆనంద్ బాబు జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ కోరారు. సోమవారం సి ఎస్ పురం మెయిన్ స్కూల్ లో జరిగిన ఏపీటీఎఫ్ సమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ నూతన కౌన్సిల్ సమావేశం లో గత రెండు సంవత్సరాలుగా ఏపీటీఎఫ్ నిర్వహించిన కార్యక్రమాల నివేదిక పైన చర్చ ఉంటుందని తర్వాత మండల శాఖ ఎన్నికలు జరుతాయని తెలిపారు. అదేవిధంగా విద్యారంగంలో జరుగుతున్న మార్పులు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చించడం జరుగుతుందని రాబోయే కాలంలో జరగనున్న ఉద్యమాల గురించి వివరించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశానికి విద్యా వేత్తలు, ఏపీటీఎఫ్ జిల్లా నాయకులు హాజరవుతారని తెలియజేశారు. కావున ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా ఆగస్టు 3న ఏపీటీఎఫ్ కౌన్సిల్ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని వారు తెలియజేశారు. ఈ సమావేశంలో ఏపిటిఎఫ్ నాయకులు డి సుబ్బరాయుడు, జి రామక్రిష్ణ, జి శ్రీహరి, ఎలికా శ్రీనివాసులు, సి హెచ్ చంద్ర శేఖర్, బత్తుల రవీంద్ర, సతీష్, యస్ వహీద్, మస్తాన్ వలి, దండే శ్రీనివాసులు, నన్నసాని గాంధీ, యన్ వి నారాయణ, ఇండ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలోని అక్రమ నీటి కనెక్షన్ దారులు వెంటనే క్రమబద్ధరించు కోవాలి

### మునిసిపల్ కమిషనర్ నారాయణరెడ్డి



**పొదిలి, పెన్ పవర్, జూలై 21**

పొదిలిలోని అక్రమ నీటి కనెక్షన్లు కలిగిన వారు ఈనెల 26వ తేదీ లోపు వాటికి సంబంధించిన డిపాజిట్లను చెల్లించి, తమ కనెక్షన్లను క్రమబద్ధరికించు కోవాలని వదిలి నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ఎన్ నారాయణరెడ్డి కోరారు సోమవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ అక్రమంగా నీటి కనెక్షన్లు కలిగి ఉండి, నీటి వినియోగం చేసుకుంటున్న వారు వెంటనే తమ కనెక్షన్లను క్రమబద్ధరించుకోవాలని ఆయన సూచించారు లేకుంటే ఎటువంటి నోటీసులు కూడా లేకుండా అక్రమంగా ఉన్న కనెక్షన్లను తొలగింప చేస్తామని కమిషనర్ నారాయణరెడ్డి హెచ్చరించారు అక్రమంగా నీటి కనెక్షన్లు కలిగి ఉన్నవారు, నిర్దిష్ట మైన డిపాజిట్లను చెల్లించడం ద్వారా, తమ కనెక్షన్లను క్రమబద్ధరించు కొని, తద్వారా మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ నారాయణరెడ్డి కోరారు.

## ఎస్టీ వర్గీకరణ చేపట్టాలని ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేత



**బేస్తవారిపేట, పెన్ పవర్ జూలై 21**

ఎంతోకాలంగా వెనుకబడిన ఎస్టి కులాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వర్గీకరణ చేపట్టాలని రాష్ట్ర గిరిజన సంఘాల స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కావేటి లక్ష్మన్న మరియు గిరిజన సంఘాల జేఏసీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ అనగాని సుధాకర్ బేస్తవారిపేట తాసిల్దార్ జితేంద్రకుమార్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఎరుకల కులానికి చెందిన ఎస్టీ జాబితా ఉన్నటువంటి తాము ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ఎంతో వెనుకబడి ఉన్నామని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు.గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలకు వర్గీకరణ చేసిన విధంగానే ఇరుకుల కులానికి చెందిన 34 ఉపకులాలు ఉన్నాయని ఎస్టీలలో వర్గీకరణ చేయబడితే ఈ 34 కులాల వారికి ఆర్థికంగా సామాజికంగా ఎంతో న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎరుకలపై శ్రద్ధ చూపి వర్గీకరణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సుధాకర్ తెలిపారు.

# వసతి గృహాలను శుభ్రంగా ఉంచాలి

# నాణ్యమైన ఆహారం అందించాలి

### పిల్లల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### బోర్డర్స్ తల్లిదండ్రులు మీపై నమ్మకంతో వస్థీగృహంలో ఉంచారు

### వారి నమ్మకాన్ని వమ్ముచేయవద్దు -ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ జులై 21**

వసతి గృహాల్లో నివసించే పిల్లలపట్ల వసతి గృహ సంక్షేమాధికారులు ప్రేమగా వ్యవహరించి వారిబాగోగులు చూసుకోవాలని , పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వసతి గృహ సంక్షేమాధికారులు సూచించారు. సోమవారం నాడు బి సి వసతి గృహ సంకేమాధికారులు ఇన్చార్జ్ సహాయ బిసి సంకేమాధికారి ఎస్ ఎమ్ డి ఖాసీం తో కలిసి ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని కలిశారు. ఈసందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ వసతి గృహాలు పేద పిల్లాలకు అలయాలుగా ఉండాలని , పరిశుభ్రంగా ఉంచి, నాణ్యమైన ఆహారపదార్థాలను సరఫరా చేయాలన్నారు. బోర్డర్స్ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బిసి బాలికల వసతి గృహంలో డ్రైనేజి వ్యవస్థ సరిగాలేదని మురుగునీరు బయటికి వెళ్లే మార్గం లేదని, వసతి గృహం మరమ్మతులకు నిధులు మంజూరు అయిన సంభదిత అధికారులు పట్టించుకోవడం లేదని బాలికల వసతి గృహం ఎచ్ డబ్ల్యు ఓ ఎమ్మెల్యే దృష్టి కి తీసుకెళ్లారు. కాకుండా తాను 20 రోజుల క్రితమే బదిలీపై వచ్చానని టాయిలెట్ తలుపులు పాడై పోవటంతో వాటికి మరమ్మతులు చేయించానని, కొన్ని కిటికీలు దోమల మెష్ వేయించానని , మురుగునీరు మోటారు ద్వారా బయటికి తొడిస్తున్నానని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఇందు లోనే కాలేజి హాస్టల్ కూడా నడుపుతున్నామని తెలిపారు. మరమ్మత్తుల కు మంజూరైన నిధుల గూర్చి మున్సిపాలిటీ కమీషనర్కు ఫోన్ చేసి ఆరాతీశారు. వెంటనే మురుగునీరు బయటికి వెళ్లే డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటుచేయాలని ఎమ్మెల్యే సూచించారు. బిసి వసతి గృహాల్లో కొన్నిచోట్ల ఒక్కరే వర్కర్లు ఉన్నారని ఫలితంగా పనులకు ఆటంకం ఏర్పడుతుందని ఏ బిసి డబ్ల్యు ఓ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా ఇంచార్జి ఏబిసిడబ్ల్యు ఓ ఎమ్మెల్లే ను దుశ్శాలువా పూలమాలతో సత్కరించారు.

# ఘనంగా పయ్యావుల ప్రసాద్ జన్మదిన వేడుకలు

**పుల్లల చెరువు పెన్ పవర్ జులై 21**

పుల్లల చెరువు మండల కేంద్రంలో టీడీపీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్ జన్మదిన వేడుకలు సోమవారం ఉప్పల హనుమంతు,కుడుముల లాలయ్య ఆధ్వర్యం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పయ్యావుల ప్రసాద్ ను శాలువలతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పయ్యావుల ప్రసాద్ మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు చూపిన ప్రేమాభిమానాలు నాకు ఎంతో ప్రోత్సాహం కలిగిస్తున్నాయి. ఈ మండల అభివృద్ధే నా లక్ష్యం, అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల హనుమంతు, మాజీ సర్పంచ్ వేముల కృష్ణయ్య, కుడుముల లాలయ్య, పగడాల విరాంజీ, హుస్సేన్, కుక్కముడి పవన్,సోమయ్య, కంచర్ల ఎల్లయ్య, దొరడ్ల పేరయ్య, బడిపాటి వెంకటరాములు, చిరదల రవి,బలిగొడుగు కృష్ణ,టీడీపీ నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణ కు ప్రజల సహకారం ఎంతైనా అవసరం

### జిల్లా పోలీసు సూపరింటెండెంట్ దామోదర్ స్పష్టం




**పొదిలి, పెన్ పవర్, జూలై 21**

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు ప్రజల సహకారం ఎంతైనా అవసరమని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ఏ ఆర్ దామోదర్ అన్నారు సోమవారం నాడు పొదిలి పట్టణ శివారులోని కాటూరి వారి పాలెం గ్రామానికి చెందిన మాకినేని వెంకట రమణయ్య, దంటు నరసింహారావు లు అత్యాధునిక సాంకేతిక తో కూడిన డ్రోన్ కెమెరాను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ దామోదర్ కు అందజేశారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఇటువంటి అత్యాధునిక పరికరాలు పోలీస్ శాఖకు ఎంతగానో తోడ్పడతాయన్నారు పోలీస్ శాఖ విధులను గుర్తించి, డ్రోన్ కెమెరాను అందజేసిన మాకినేని వెంకటరమణయ్య, దంటు నరసింహారావు లను ఎస్పీ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ లక్ష్మీనారాయణ, పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి వెంకటేశ్వర్లు, పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారం

-మన్నేపల్లి కార్తీక్



**సి.ఎస్ పురం, పెన్ పవర్ జులై 21**

మండల కేంద్రంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు సూచనల మేరకు మండల తెలుగు యువత నాయకులు పంచాయతీ వార్డు మెంబర్ కార్తీక్ ఆధ్వర్యంలో సోమవారం బూత్ నెంబర్ 80 లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగముగా ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని కరపత్రాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మన్నేపల్లి కార్తీక్ మాట్లాడుతూ గడచిన సంవత్సర కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు గ్రామాలలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో అభివృద్ధి తప్ప మరే ప్రభుత్వం చేయలేదన్నారు ఎన్టీఆర్ భరోసా పెన్షన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాలను ప్రజలకు వివరించారు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం త్వరలో ప్రారంభిస్తారని తెలిపారు ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ప్రత్యేక యాప్ లో నమోదు చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోకల మాలాద్రి, రాయిని వెంకటేశ్వర్లు, తోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 21**

మండలంలోని కోవిలంపాడు గ్రామ సచివాలయంను ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు సచివాలయంలో రికార్డుల నిర్వహణ విధుల్లో ఉద్యోగుల హాజరు ప్రజలకు అందించే సేవలపై పరిశీలన చేశారు ప్రజలకు వేగవంతమైన సేవలందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు తనిఖీ సందర్భంగా సచివాలయం సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు అనంతరం పి 4 పథకానికి సంబంధించిన అంశాలపై సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలందించేందుకు పి 4 పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని, సచివాలయ సిబ్బంది ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తీసుకొని పథకం అమల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు ప్రజల సౌకర్యార్థం మరింత సేవలు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణస్వామికి ఆదివారం ఆదాయం రూ. 95,472లు

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 21**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామికి ఆదివారం ఆదాయం రూ.95,472 లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. దర్శన టికెట్లు అమ్మకం ద్వారా ఆదాయం రూ.53,600 లు, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ.22,760 లు , శాశ్వత అన్నదానమునకు ఆదాయం రూ.13,596 పంచామృత అభిషేకమునకు రూ.5,516 లు వచ్చినట్లు తెలిపారు.

## నేడు బేస్తవారిపేట మండల సర్వసభ్య సమావేశం

**బెస్తవారిపేట, పెన్ పవర్ జులై 21:**

బేస్తవారిపేట మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు బేస్తవారిపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షులు వేగినాటి ఓసూరారెడ్డి అధ్యక్షతన జరగనుందని బేస్తవారిపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ రంగనాయకులు సోమవారం తెలిపారు. కావున ఈ సమావేశానికి బేస్తవారిపేట మండలంలోని అందరి సర్పంచులు మరియు ఎంపీటీసీ సభ్యులు, కో ఆప్షన్ నెంబర్లు ఈ సమావేశాన్ని హాజరు కావాలన్నారు. మండలంలోని అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ సెక్రెటరీ వీఆర్వోలు విధిగా తమ తమ శాఖలకు సంబంధించిన సమాచారంతో హాజరుకావాలని పేర్కొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత

గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి సహాయ సహకారంతో రైతుల సమస్యల పరిష్కారం.

కొమరోలు ఇడమ కళ్ళు సహకార సంఘాలకు చైర్మన్ లు గా ఎంపికైన ముత్తుముల సంజీవరెడ్డి, బిజ్జం రవీంద్రారెడ్డి.

బాధ్యతలు స్వీకరించిన నూతన చైర్మన్‌లు.












**కొమరోలు పెన్ పవర్ జూలై 21**

కొమరోలు మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తామని కొమరోలు సహకార సంఘానికి నూతనంగా ఎన్నికైన ముత్తుముల సంజీవరెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి సిఫారసు మేరకు ప్రభుత్వం కొమరోలు మండలంలోని కొమరోలు సహకార సంఘానికి చైర్మన్ గా కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ,మాజీ ఎంపీటీసీ సభ్యులు ,గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరులు ముత్తుముల సంజీవరెడ్డిని ఎంపిక చేశారు. అలాగే కొమరోలు మండలంలోని ఇడమకల్లు సహకార సంఘానికి చైర్మన్ గా బిజ్జం రవీంద్రారెడ్డిని ఎంపిక చేశారు .ఆ మేరకు సంజీవరెడ్డి ,రవీంద్రారెడ్డి సోమవారం కొమరోలు, ఎడమకల్లు సహకార సంఘాల కార్యాలయాల్లో నూతన చైర్మన్లు పదవి బాధ్యతలు స్వీకరించారు .ఆ సందర్భాన్ని పురస్కరించుకొని కొమరోలులోని సహకార సంఘ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనీని వెంకటేశ్వర్లు యాదవ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా ముత్తుముల సంజీవరెడ్డి ,బిజ్జం రవీంద్రారెడ్డి, గిద్దలూరు సహకార సంఘం నూతన చైర్మన్ దుత్త బాల ఈశ్వరయ్య ,గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్లు షేక్ హసీనా ,బిజ్జాల తిరుమల్ రెడ్డి, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గిద్దలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గజ్జలకొండ నారాయణ ,కొమరోలు మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్, తదితరులు గా హాజరయ్యారు. అంతకుముందు కొమరోలు సహకార సంఘం నూతన చైర్మన్ గా ముత్తుముల సంజీవరెడ్డి తమ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు .ఆ సందర్భంగా సంజీవరెడ్డిని పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు శాలువా పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సంజీవరెడ్డి నూతన చైర్మన్ గా బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుంచి అధిక సంఖ్యలో కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు. రైతులను ఉద్దేశించి సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు, రైతులకు కూడా సహకార సంఘం పరంగా ఇలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తేవాలని ,వాటి పరిష్కారానికి సహకరించాలని కోరారు .గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సహకారంతో రైతుల అభివృద్ధికి వారి సమస్యల పరిష్కారానికి తాము కృషి చేస్తామని పేర్కొన్నారు. తమపై ఉన్న నమ్మకంతో తమను సహకార సంఘాలకు చైర్మన్లుగా నియమించుటకు సహకరించిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని పేర్కొన్నారు. జనసేన జిల్లా కార్యదర్శి గజ్జలకొండ నారాయణ ఏర్పాటు చేసిన కేకు ను సంజీవరెడ్డి కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఆ కార్యక్రమంలో సహకార సంఘాల నూతన చైర్మన్ లు సంజీవరెడ్డి ,రవీంద్రారెడ్డి లను పలు గ్రామాల కూటమి పార్టీల నేతలు కార్యకర్తలు శాలువా, పూలమాలు, బొకేలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు .వారందరికీ నూతన చైర్మన్లు ధన్యవాదాలు తెలిపారు. ఆ కార్యక్రమంలో కొమరోలు మండల టిడిపి కన్వీనర్ తిరుమలరెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి పాతకోట బ్రహ్మానందరెడ్డి ,బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి, కొమరోలు మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్. కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని ,కొమరోలు సహకార సంఘం మాజీ అధ్యక్షులు పులకుర్తి వెంకటేశ్వర్లు, టిడిపి నేతలు పాలు గుళ్ల మల్లికార్జున రెడ్డి ,న్యాయవాది విజయకుమార్ రెడ్డి, పేరాల లక్ష్మీ నరసయ్య, పెనుగొండ రమణ, తుమ్మలపెంట వెంకటరమణ , దద్దవాడ మాజీ సర్పంచ్ బిజ్జం వెంకట్రామిరెడ్డి, బిన్నీ భాష, నాయబ్ రసూల్ ,షాను తో పాటు పలు గ్రామాలను తరలివచ్చిన టిడిపి బిజెపి జనసేన పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొని నూతన చైర్మన్ లను ఘనంగా సన్మానించారు.

# రైతు సహకార సంఘం అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రంగారెడ్డి







అర్ధవీడు, పెన్ పవర్ , జులై 21

అర్ధవీడు రైతు సహకార సంఘం అధ్యక్ష బాధ్యతలను సోమవారం కొనతం రంగారెడ్డి స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని వ్యవసాయదారులకు తమ బ్యాంకు తరపున వివిధ రుణాలు అందజేస్తామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. చైర్మన్ గా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు ఇచ్చినందుకు నియోజకవర్గ శాసన సభ్యులు అశోక్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు లాక రమణ, గుర్రాల రామకృష్ణ బాధ్యతలు స్వీకరించారు.

## భారతీయ జనతాపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ జె వి నారాయణ



**గిద్దలూరు పెన్ వర్ జులై 21**

భారతీయ జనతాపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గా డాక్టరు జె వి నారాయణను నియమిస్తూ ఆపార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీచేసింది. డాక్టర్ నిన్నటి వరకు భారతీయ జనతాపార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా పార్టీ వైభవానికి ఎంతో కృషి చేశారు. పార్టీ సభ్యత్వాలవిషయంలో అయన కృషి ప్రశంశనీయం. పార్టీ నాయకునిగానే కాకుండా డాక్టరుగా ప్రజలతో మమేకమై పార్టీ అబివృద్ధి కి పాటు పడ్డాడు. మృదుస్వభావిగా డాక్టర్ పేరుగాంచారు. డాక్టర్ జె వి కలగోపు తనం పార్టీ పురోభివృద్ధి కి పాటుపడటం వంటివి ప్రామాణికంగా బిజెపి అధిష్టానం డాక్టర్ను జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమిచ్చారని తెలుస్తుంది. డాక్టర్ జె వి ఆధ్వర్యంలో బిజెపి పురోభివృద్ధి సాధిస్తుందని, పలువురు ఆపార్టీ నాయకులు పేర్కొంటున్నారు. డాక్టర్ జె వి నారాయణను జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమిచటం పట్ల అభినందనలు తెలుపుతున్నారు.

# విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి

ప్రభుత్వ వైద్యాధికారి శరత్ చంద్ర





**పొదిలి, పెన్ పవర్, జూలై 21**

విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వ వైద్యాధికారి శరత్ చంద్ర కోరారు సోమవారం నాడు పొదిలి పట్టణ శివారులోని కస్తూరిబా గాంధీ పాఠశాల లో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారి శరత్ చంద్ర మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందన్నారు అందులో భాగంగానే విద్యార్థులకు ప్రతిఏటా రెండు సార్లు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు అంగన్వాడి పిల్లల నుండి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థుల వరకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు ప్రభుత్వం కల్పిస్తున్న ఇటువంటి సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగపరుచుకోవడం ద్వారా పరిపూర్ణమైన ఆరోగ్యవంతులుగా తయారు కావాలని ఆయన సూచించారు విద్యార్థులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం తోపాటు అవసరమైన విద్యార్థులకు మందులు కూడా అందజేయడం జరుగుతుందని ఆయన చెప్పారు విద్యార్థులు తమ చదువుతోపాటు ఆరోగ్యం పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి శరత్ చంద్ర కోరారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగలక్ష్మి, కస్తూరిబా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, వైద్యశాఖ అధికారులు సుప్రజ, శ్రీనివాసరెడ్డి, ఏ ఎన్ ఎం లు కే విజయ, ఎన్ రాణి, లక్ష్మీ తో పాటు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పొట్లూరి సాల్మన్ మృతికి నివాళులర్పించిన మాజి ఎమ్మెల్యే అన్నా

**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ జులై 21**

మార్కాపురం పట్టణం 5వ వార్డు మాజి కౌన్సిలర్ సుస్మిత భూషణ్ భర్త పొట్లూరి సల్మాన్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ సమనవ్యయకర్త అన్నా రాంబాబు సాల్మన్ పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



# ఆశానికేతన్‌కు నిత్యావసర వస్తువులు పంపిణీ....



**కావలి పెన్ పవర్ (ఆర్సీ ఇంచార్జ్ )జులై 21**

ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 75వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఐసీఈయూ, కావలి ఆధ్వర్యంలో కావలి మండల పరిధిలోని తాళ్లపాలెంలోని ఆశానికేతన్ కేంద్రానికి సోమవారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.భారతీయ జీవిత బీమా సంస్థ, కావలి మేనేజర్ ఏ. బాలాజీ బాబు, ఐసీఈయూ అధ్యక్ష, కార్యదర్శులు సి.హెచ్. ఫణీంద్ర కుమార్, బి. సాయినాథ్ సింగ్ పాల్గొన్నారు. బ్రాంచ్ ఉద్యోగులతో పాటు ఆశానికేతన్ సభ్యులు జషింత, పి. శ్రీనివాసులు తదితరులు ఈ సేవా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆశానికేతన్ నిర్వాహకులు ఏఐఐఈఏ, ఐసీఈయూ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

పెన్ పవర్

నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# మామిడి రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుంది

## 150 కోట్ల రూపాయలు సబ్సిడీ మామిడి రైతులకు ప్రభుత్వం అందజేస్తుంది -జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్





**చిత్తూరు పెన్ పవర్ జూలై 21**

పారదర్శకంగా సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని ప్రత్యేక సమావేశం మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి,అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడేల్, ఉద్యానశాఖ డిడి మధుసూదన్, అగ్రికల్చర్,ఉద్యానవన, సెరికల్చర్,మండల స్థాయి అధికారులతో మామిడి పంటను వివిధ ఫ్యాక్టరీలకి తరలించిన రైతులు జాబితా సమగ్ర నివేదికపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు సేకరించిన మామిడికి రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న రూ.4 సబ్సిడీ మొత్తం రూ.150 కోట్లు రైతులు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.తోతాపురి మామిడి రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న సబ్సిడీ దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత మండల అధికారులపై ఉందని తెలిపారు.జూన్ నెల వరకు సేకరించిన మామిడికి సంబంధించి సబ్సిడీ జూలై నెలలో, అలాగే జూలై నెలలో సేకరిస్తున్న మామిడికి సంబంధించి సబ్సిడీ ఆగస్టు నెలలో రైతులు ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఇప్పటి వరకు రైతుల ద్వారా సేకరించిన మామిడికి సంబంధించి రైతుల వివరాలు మరియు వారు ప్రాసెసింగ్ యూనిట్లకు అందించిన మామిడి వివరాలను జాబితా రూపంలో తయారుచేసి మండల హార్టికల్చర్ అధికారులకు అందించడం జరిగిందని తెలిపారు.జిల్లా స్థాయిలో సేకరించి పంపిన రైతుల వివరాలు,తోతాపురి మామిడి తూకం, తదితర వివరాలను మండల అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులు గ్రామ స్థాయిలోని విలేజ్ అగ్రికల్చర్ హార్టికల్చర్ మరియు విలేజ్ రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని రైతుల వద్దకు క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించి సరిచూసు కోవాలన్నారు.రైతుల బ్యాంకుల ఖాతాలకు సంబంధించి బ్యాంక్ వివరాలు,ఐఎఫ్ ఎస్ సి కోడ్ మరియు ఈ క్రాప్ పంటలను పరిశీలించాలని తెలిపారు.

ఇతర రాష్ట్రాలకు తరలించిన మామిడి రైతులకు ప్రభుత్వం మద్దతు ధర అందజేస్తుందని తెలిపారు.అటువంటి నివేదికలు జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని ర్యాంప్ డేటా రిచ్ కి 10 రోజుల లోపల పూర్తి చేయాలని, రొంపిచర్ల, పులిచెర్ల,బంగారుపాళ్యం,యాదమరి,సదుం, పలమనేరు మండలాల అధికారులతో సంబంధిత రైతుల వివరాలపై ఆరా తీశారు.2.25 లక్షల మెట్రిక్ టన్నులతో కూడిన 22,435 రైతుల డేటా మండల స్థాయి బృందాలకు పంపిణీ చేయబడిందని,ఆర్.ఎస్.కె స్థాయిలో రైతుల వివరాలను ఆర్.ఎస్.కె ఇన్‌చార్జులు మరియు వీఆర్వోలు కలిసి పరిశీలించాలని, పరిశీలన అనంతరం మండల వారీగా రైతుల జాబితాను తయారు చేసి,ఎమ్ఏఓ,హెచ్ఓ, తహసీల్దార్ సంతకాలతో ధృవీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ మురళీకృష్ణ,సెరికల్చర్ జెడి.పద్మావతి, మార్కెటింగ్ ఏడి పరమేశ్వరన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కొరిడ్ సంస్థ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు ఉచిత వైద్య శిబిరం







**కావలి, పెన్ పవర్ జూలై 21**

కావలి పట్టణంలో కురిటి సమస్త ఆధ్వర్యంలో చుట్టుపక్క గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద చిన్న పిల్లలకు కోరిడ్ సంస్థ సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. చిన్న పిల్లల డాక్టర్లచే పరీక్షలు చేయించారు. అనారోగ్యంగా ఉన్న బిడ్డలను ఉచితంగా మందులు పంపిణీ చేసి ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని తల్లిదండ్రులకు సూచనలు సలహాలు చేశారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ, కురీట్ సంస్థ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమంలో కూడా ఎన్నో నిర్వహించారని ఇటువంటి కార్యక్రమాలు చేయడం ఆ సమస్త వ్యవస్థాపన రావేల జైపాల్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొరిడ్ సంస్థ సూపర్వైజర్ దంతం సునీల్ మరియు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విలీనంపై వెనక్కి తగ్గండి

## రాజుగుంట పాఠశాలకు తాళం



**శ్రీకాళహస్తి పెన్ పవర్, జూలై 21**

మోడల్ స్కూళ్ల పేరిట కూటమి సర్కార్ అవలంబిస్తున్న పాఠశాలల విలీన ప్రక్రియపై వెంటనే వెనక్కి తగ్గాలని శ్రీకాళహస్తి మండలంలోని రాజుగుంట గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. 3, 4, 5 తరగతులను మన్నవరంలో విలీనం చేయడాన్ని నిరసిస్తూ సోమవారం రాజుగుంట గ్రామ ప్రాథమిక పాఠశాలకు తాళాలు వేశారు. గ్రామానికి మూడు కిలోమీటర్ల అవతల ఉన్న మన్నవరంకు వెళ్లి రావాలంటే మార్గమధ్యంలో అవరోధాలు చాలానే ఉన్నాయని వారు వాపోయారు. వర్షాకాలం ఏటి కాలువ ఉప్పొంగి ప్రవహించే క్రమంలో పిల్లలు పాఠశాలకు ఎలా చేరుకోవాలని ప్రశ్నించారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని తమ పిల్లలను మన్నవరం పంపాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. విలీన ప్రక్రియ ఆపాలని గత నెల రోజులుగా అధికారులు, ప్రజా ప్రతినిధుల చుట్టూ కాళ్ళరిగేలా తిరుగుతున్నా ప్రయోజనం శూన్యమని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి విలీన ప్రక్రియను ఆపాలని కోరారు.

# చెరువులను తలపిస్తున్న వీధులు

## పట్టించుకోని అధికారులు, పాలకులు..

## అవస్థలో టెంకాయ తోపు గ్రామస్తులు..





**పెళ్లకూరు, పెన్ పవర్, జూలై 21**

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం నెల్లుబల్లి గ్రామపంచాయతీలోని టెంకాయ తోపు గ్రామం 71 వ జాతీయ రహదారి పక్కనే కలదు. రోడ్డు విస్తరణ భాగంలో నీరు పోయేదానికి కాలువ ఏర్పాటు చేయకపోవడంతో వీధులు చెరువులను తలపిస్తున్నాయి. దీని కారణంగా ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితిలో ప్రజలు ఉన్నారు. గత కొంతకాలంగా గ్రామస్తులు అధికారులు, పాలకులు దృష్టికి తీసుకోగా హైవే వాళ్లకు చెప్పి పనులు చేయించుకోవడం హైవే వాళ్లు నిర్లక్ష్యం వ్యవహరించడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితిలో ఉన్నారు. చిన్నపాటి వర్షానికి వీధులు చెరువులను తలపిస్తున్నాయి. కూటమి నాయకులైన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో వస్తున్న నాయకులు ఈ దుస్థితి గ్రహించి రోడ్లు ఎత్తు పెంచి సిమెంట్ రోడ్లు వేసి తమ జీవన సూచిని, రోడ్ల పరిస్థితిని మార్పు తీసుకొస్తారని టెంకాయ తోపు ప్రజల ఆశగా ఎదురుచూస్తున్నారు. గత తుఫాను సమయంలో ఇలాగే నీరు నిలువ ఉండి పిల్లలు, పెద్దలు విష జ్వరాల బారిన పడ్డారు అని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం వస్తుడంతో మరలా పరిస్థితి వస్తుందని ఆందోళన చెందుతున్నారు.

# కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు

## - మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 18**

కూటమి ప్రభుత్వం సంక్షేమాన్ని విస్మరించి,ప్రతిపక్ష నేతలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. సోమవారం సూళ్లూరుపేట పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ నాయన ఖండించారు.ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూడడం అత్యంత దుర్మార్గం అన్నారు. రాజకీయ కక్షతోనే రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అక్రమ అరెస్టు చేశారని తెలిపారు. రెడ్ బుక్ రాజ్యాంగం ఇలాగే కొనసాగితే ప్రజలు రోడ్డు ఎక్కడం ఖాయం అన్నారు. కిందిస్థాయి ఉద్యోగులను బెదిరించి వారికి అనుకూలమైన స్టేట్మెంట్లు తీసుకుని అవే ఆధారాలు అంటూ ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేశారని తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కుంభకోణాలు జరిగాయి అంటూ రోజుకో కొత్త డ్రామాలతో కూటమి ప్రభుత్వం పబ్బం గడుపుతుందన్నారు. సూపర్ సిక్స్, వందకు పైగా హామీలు వంటి వాటన్నిటిపై వైఎస్ఆర్సీపీ ప్రశ్నిస్తుందని భయంతోనే దాడులకు పాల్పడడం, అక్రమ కేసులు పెట్టడం వంటి చర్యలు కూటమి సర్కార్ చేస్తుందన్నారు. మొదట రూ.30వేల కోట్ల స్కామ్ అని మొదలుపెట్టిన కూటమి సర్కార్ పాలకులు దానిని ఇప్పటికి రూ.2వేల కోట్లకు వారే తగ్గించారని,వైయస్సార్సీపి హయాంలో దశలవారీగా మద్య నిషేధం చేయాలన్న ఆలోచనతోనే ప్రభుత్వమే షాపులు నడిపిందని, అప్పుడు స్కామ్ ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. పారదర్శకంగా అమలు చేసిన మద్యం విధానంపై అక్రమ కేసులు నమోదు చేయడం అంటే రెడ్ బుక్ కుట్ర అన్నారు.చంద్రబాబు డైరెక్షన్లో సాగుతున్న కుట్ర కేసులను సిట్ దర్యాప్తు పేరిట బరితెగిస్తోందని అన్నారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు ఉన్నారు.

# ఆర్డీవోను కలిసి వినతి పత్రం

# అందజేసిన భారతీయ కిసాన్- సంఘ్..





**సూళ్లూరుపేట, పెన్ పవర్, జూలై 21**

2024 నవంబర్, డిసెంబర్ మాసాలలో సంభవించిన ఫైంజల్ తుఫాను వర్షాలు కారణంగ సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో పంటలు నష్టపోయిన రైతులు రెవెన్యూ డివిజన్ అధికారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రబి లో నష్టపోయిన రైతులకి ఖరీఫ్ ప్రారంభమైన పరిహారం ఇవ్వలేదని వెంటనే ఇప్పించాలని భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు నష్టపోయిన రైతులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన వెంటనే చెల్లిస్తామని అధికారులు చెబుతున్నారు. విపత్తు నిధులు ఏమయ్యా అని భారతీయ కిసాన్ సంఘ నాయకులు, రైతులు ,అధికారుల ను ప్రశ్నించారు. ఇకనైనా వెంటనే చెల్లించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో తడ మండలంలోని గద్దగుంట రైతులు, సూళ్లూరుపేట మండలంలోని మన్నార్ పోలూరు ,నూకల పాలెం పడమట కండ్రిగ ,సూళ్లూరు ,కోణం బట్టు ,తదితర గ్రామాల రైతులు భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి పాదర్తి రాజారెడ్డి, తిరుపతి జిల్లా అధ్యక్షులు ఇండ్ల శశికిరణ్, పెళ్లకూరు మండల అధ్యక్షులు లోకు ప్రసాద్, నాయుడుపేట మండలం ఉపాధ్యక్షుడు మదనం భేటీ శ్రీనివాసులు , వెంకటాచలం , పోలయ్య , చంద్రశేఖర్,కైలేషా, జానకి రామయ్య, రమేష్ రెడ్డి, బాలయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కనుపర్తి రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి.

**కావలి పెన్ పవర్**

కావలి పట్టణంలో 23వ వార్డు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కనుపర్తి రాజశేఖర్ వారి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసినదే, వైద్యశాలలో ఉన్నప్పుడు ఆమెను మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పరామర్శించారు అనంతరం కొన్ని రోజుల తర్వాత ఆమె మరణించడం జరిగింది. మరణించిన సమయంలో లేకపోయినా అందువల్ల సోమవారం వెంగళరావు నగర్ లోని వారి నివాసమునకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రామి రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డితో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు వార్డ్ ఇంచార్జ్ ఉన్నారు.





# ఫెంజల్ తుఫాను నష్ట పరిహారం ఇప్పించాలి

**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 21**

సూళ్లూరుపేట డివిజన్ లో గత సంవత్సరం 2024 నవంబర్ నెలలో సంభవించిన ఫెంజల్ తుపాను కారణంగా నష్టపోయిన రైతులకు విపత్తు నష్ట పరిహారం ఇప్పించాలని సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కి తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్ ఆధ్వర్యంలో భారతీయ కిసాన్ సంఘ్ నేతలు వినత పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంగ్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు ఇండ్ల శశి కిరణ్,రాష్ట్ర కార్యదర్శి పాదర్తి రాజారెడ్డి,ఓజిలి,పెళ్లకూరు, నాయుడుపేట మండలాల బి కే ఎస్ అధ్యక్షులు ప్రసాద్, వెంకటాచలం, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## అంకమ్మ గుడి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి మరో వారం బ్రేక్



**కందుకూరు పెన్ పవర్,జూలై 18**

పట్టణంలోని అంకమ్మ గుడి ప్రాంగణంలో జరుగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని యధాతథ స్థితిలో మరో వారం రోజులు పాటు ఉంచాలని హైకోర్టు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ మాజీ ఆలయ ధర్మకర్త దివి లింగయ్య నాయుడు కొద్దిరోజుల క్రితం హైకోర్టును ఆశ్రయించారు. దానిపై గురువారం విచారణ చేపట్టిన హైకోర్టు కేసును 21 తేదీకి వాయిదా వేస్తూ అంతవరకు యధాతథ స్థితిని కొనసాగించాలని ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే సోమవారం దేవాలయానికి సంబంధించి కొన్ని ఫోటోలను రూములు నిర్మించిన తిరునాళ్లకు ఎలాంటి ఇబ్బంది లేదని హైకోర్టుకు సమర్పించడంతో సరైన ఆధారాలు సమర్పించలేదని సంతృప్తి చెందని హైకోర్టు వచ్చే సోమవారానికి వాయిదా వేశారు.

## జాతీయస్థాయి ఆర్మీ అటాచ్మెంట్ క్యాంపుకు వివేక డిగ్రీ కాలేజ్ విద్యార్థుల ఎంపిక



**కందుకూరు పెన్ పవర్,జూలై 21**

వివేక డిగ్రీ కళాశాల 34 (ఏ) బెటాలియన్ 187(బి) కాయ్ ఎన్డీఏ విభాగమునకు చెందిన ముగ్గురు ఎన్సిసి క్యాడేట్స్ థామస్, అఖిల్, వేణుగోపాల్ లు జాతీయస్థాయిలో ఈనెల 15వ తేదీ నుండి 24వ తేదీ వరకు సికింద్రాబాద్ లో నిర్వహించే ఆర్మీ క్యాంపునకు ఎంపికయ్యారు. ఈ శిబిరం భారత సైన్యం ఆధ్వర్యంలో నిర్వహించబడుతుండగా దేశవ్యాప్తంగా ఎంపికైన ఎన్సిసి క్యాడేట్స్ ఇందులో భాగస్వామ్యం అవుతారు. ఈ శిక్షణ శిబిరంలో ఫిజికల్ ఫిట్నెస్,డ్రిల్ తదితర అంశాలపై క్యాడేట్ కు శిక్షణ ఇస్తారు. ఇది వారు డిఫెన్స్ లో చేరే దిశగా కీలక అనుభవంగా నిలుస్తుంది. ఈ సందర్భంగా.. ఎంపికైన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరివెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ఎన్సిసి సీటిఓ వేణు గోపాలరెడ్డి,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## వీడే మన వారసుడు చిత్ర యూనిట్ ను అభినందించిన మర్రిపూడి శ్రీనివాసరావు

**కందుకూరు పెన్ పవర్, జూలై 21**

వీడే మన వారసుడు చిత్రము విజయవంతమైన సందర్భంగా సినిమా హీరో ఉప్పు రమేష్ హీరోయిన్లను ఆదిత్య గ్రాండ్ రెస్టారెంట్ అధినేత మర్రిపూడి శ్రీనివాస రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మర్రిపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ కందుకూరు ప్రాంత వాసిగా అద్భుతమైన చిత్రాన్ని తీసిన నిర్మాత దర్శకుడు హీరో కోవూరు గ్రామానికి చెందిన రమేష్ ను అభినందించారు. అంతేకాక పల్లెటూరి వాతావరణం కళ్లకు కట్టినట్లు తీశారని అన్నారు. వీడే మన వారసుడు సినిమా ద్వారా సమాజానికి ఒక చక్కటి సందేశాన్ని ఇచ్చారని శ్రీనివాసరావు అభినందించారు.





# అందరికీ నచ్చేలా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ

**అన్ని సౌకర్యాలతో కొత్త కాలనీలు ఏర్పాటు -సౌకర్యాలు, ఉద్యోగాలు అన్నీ మీరు కోరుకున్నట్టే**

**భూములు కోల్పోతున్న రైతులకు ఎమ్మెల్యే ఇంటూరి భరోసా -ఉప్పరపాలెం, రామకృష్ణాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం**







**ఉలవపాడు పెన్ పవర్, జూలై 21**

ఇండోసోల్ కంపెనీకి సంబంధించి భూములు కోల్పోతున్న రైతులు, మిగిలిన గ్రామస్తులకు మెరుగైన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లభించేలా చూడడమే తన ముందున్న లక్ష్యమని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. భూములకు సంబంధించిన నష్టపరిహారం, కొత్తగా నిర్మించబోయే కాలనీలు, వాటిలో కల్పించబోయే సౌకర్యాలు ఇలా అన్ని విషయాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. దీంతో ఉప్పరపాలెం, రామకృష్ణాపురం గ్రామస్తుల ముఖాల్లో ఆనందోత్సవాలు పొంగిపోయాయి.సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని ఆ రెండు గ్రామాల్లో సోమవారం సాయంత్రం ఇంటూరి నాగేశ్వరావు పర్యటించి, గ్రామస్థులను ఆప్యాయంగా పలకరించారు. ప్రభుత్వ పథకాల గురించి కరపత్రాల రూపంలో ప్రచారం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల లోని మహిళలు, యువకులు ఇప్పటిదాకా సాగిన అబద్ధపు ప్రచారాలను పక్కనపెట్టి తమ నేతతో మనసు విప్పి మాట్లాడారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ భూముల విషయంలో ఏ ఒక్కరూ ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని, ప్రభుత్వం తరపు నుంచి అందరికీ న్యాయం జరిగేలా నష్టపరిహారం ఇచ్చేలా బాధ్యత తీసుకుంటానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకురాలు కే కుసుమకుమారి, గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదాము, పోలుబోయిన శ్రీనివాసులు, రాంబాబు, బ్రహ్మయ్య, కత్తి మహేష్, శారద, డేవిడ్ అన్ని మండలంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు మహిళలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# రోగులకు సేవలు చేసే భాగ్యం లభించటం పూర్వజన్మసుకృతంగా భావించాలి

**కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బదిలీపై వెళ్లిన వైద్యాధికారి సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు**

**బదిలీపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన వైద్యాధికారి సిబ్బందికి ఆత్మీయ స్వాగతం**










**కొమరోలు పెన్ పవర్ జూలై 21**

వైద్య ఆరోగ్యశాఖలో విధులు నిర్వహిస్తూ రోగులకు సేవ చేసే భాగ్యం లభించడం ఉద్యోగుల పూర్వజన్మ సుకృతమేనని కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా పనిచేస్తూ బేస్తవారిపేట మండలం గలిజరగుల్ల కు బదిలీపై వెళ్లిన చల్లగాలి చైతన్య దీపక్ పేర్కొన్నారు..కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా పనిచేసిన చల్లగాలి చైతన్య దీపక్ సాధారణ బదిలీల్లో భాగంగా బేస్తవారిపేట మండలం గలిజరగుల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యాధికారిగా వెళ్లారు. అలాగే కొమరోలు లోని పీహెచ్సీలో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న కెజియా ను కిష్టం శెట్టిపల్లె పి ఎస్ సి కి, ఎఫ్ ఎన్ ఓ భాషను రాజుపాలెం పి ఎస్ సి కి, అటెండర్ గా పనిచేస్తున్న శ్రీనివాసులను అర్ధ వీడు పిఎస్సి కి బదిలీ చేశారు. అలాగే గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న పలువురు ఏఎన్ఎం లను కూడా బదిలీపై ఇతర మండలాలకు కేటాయించారు. వారందరూ కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రిలీవై వారి కేటాయించిన స్థానాలలో చేరారు. బదిలీపై వెళ్లిన వారి స్థానాలలో కొత్తవారిని నియమించారు. కొమరోలు ప్రభుత్వ విద్యాధికారిగా అనంతపురం జిల్లాలో వైద్యాధికారిగా పనిచేస్తున్న శాంతిని నియమించగా, తురిమెళ్ళ పి ఎస్ సి లో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణిని కొమరోలు కు బదిలీ చేశారు, వారితోపాటు గ్రామ సచివాలయాల్లో ఏఎన్ఎంలుగా పలువుని కూడా నియమించారు వారందరూ విధులలో చేరి రోగులకు సేవలు అందిస్తున్నారు. కాగా బదిలీపై వెళ్లిన ప్రభుత్వ వైద్యాధికారి తో పాటు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు చెబుతూ బదిలీపై వచ్చిన వైద్య అధికారిని శాంతితో పాటు పలువురు సిబ్బందికి స్వాగతం పలుకుతూ సోమవారం కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు .ఆ సమావేశానికి కొమరోలు వైద్యాధికారి చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా ,హెచ్ ఈ ఓ ఆవులయ్య వ్యాఖ్యతగా వ్యవహరించారు. ఆ సందర్భంగా డాక్టర్ చైతన్య దీపక్ తో ఉన్న అనుబంధాన్ని ఆయన అందించిన సహాయ సహకారాలను పంచిన ప్రేమానురాగాలను జ్ఞాపకం చేసుకుంటూ పలువురు సిబ్బంది డాక్టర్ చైతన్య దీపక్ సేవలను కొని ఆడారు. ఆ సందర్భంగా చైతన్య దీపక్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగాలు లభించడం విధులలో చేరి రోగులకు సేవలు చేసే భాగ్యం లభించటం పూర్వజన్మ సుకృతం అని అందువల్ల అన్ని విభాగాల సిబ్బంది అంకిత భావంతో రోగులకు మెరుగైన సేవలు అందిస్తూ పూర్వజన్మ సుకృతం వలన లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారిని శాంతి మాట్లాడుతూ తాను గతంలో పనిచేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది సహకారం లేక అనేక కష్టనష్టాలకు ,ఇబ్బందులకు గురి అయ్యారని ,అయితే కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణిగా చేరిన తర్వాత ఇక్కడి సిబ్బంది అందిస్తున్న సహకారం ,చూపిస్తున్న ప్రేమను రాగాలు తన ఎంతో ఆనందానికి, ఉత్సాహాన్ని గురి చేస్తున్నాయని ,,దీనితో తనకు నరకం నుంచి స్వర్గంలోనికి వచ్చిన అనుభూతి కలుగుతున్నదని ఆమె పేర్కొన్నారు .డాక్టర్ చైతన్య దీపక్ కు ఇచ్చిన సహాయ సహకారాలు తనకు కూడా అందించి ప్రాథమిక ఆరోగ్యంగా కేంద్ర అభివృద్ధికి రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు తోడ్పాటు అందించాలని ఆమె కోరారు. డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ కొమరోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల వద్ద నుంచి ఏఎన్ఎం స్టాఫ్ నర్స్ ల వరకు, అటెండర్ నుంచి ఫార్మసిస్ట్ వరకు ఉద్యోగులు అంకిత భావంతో చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని, దీనితో తాను కూడా రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తూ రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధికి, మంచి సాధించేందుకు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. ఆ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ రమేష్, వీడియో గ్రాఫర్ నాగరాజు ,స్టాఫ్ నర్స్ లు హసీనా ,సుకన్య ,ప్రభావతి,,ల్యాబ్ టెక్నీషియన్ కళ్యాణి, ఎఫ్ ఎన్ ఓ రాఘవి, హెల్త్ సూపర్వైజర్ సౌజన్య, ఆవులయ్య ఆఫీస్ సబార్డినేటర్ ఇస్మాయిల్, యశోద, భాషా, శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్లు ,సచివాలయాలలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొని బదిలీపై వెళ్లిన వైద్యాధికారి చైతన్య దీపక్ కు సిబ్బందికి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలుకుతూ డాక్టర్ తో గల అనుబంధాన్ని జ్ఞాపకం చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. నూతనంగా ఆరోగ్య కేంద్రానికి వచ్చిన వైద్యాధికారిని శాంతి తో పాటు పలువురు సిబ్బందికి స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించారు.

## ఆగస్టు 17న ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు జూలై 21**

ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ బ్రోచర్ ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్ ఆవిష్కరించారు. రాష్ట్ర కరాటే అసోసియేషన్ ఉపాధ్యక్షులు నల్లూరి మోహన్ రావు మాట్లాడుతూ ఆగస్టు 17 వ తేదీ ఒంగోలు కరాటే పోటీలు జరుగు తున్నట్లు తెలియజేశారు. బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఈ కార్యక్రమంలో సిద్ధార్థ కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళీకృష్ణ, సిద్ధార్థ కరాటే అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ ప్రతిభ విద్యాసంస్థల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా కరాటే అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గుండవరపు రాఘవ, ఉపాధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కోవిలంపాడులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 21**

మండలంలోని కోవిలంపాడు గ్రామంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు సూచనలతో క్లస్టర్ ఇంచార్జి రజ్జాబ్ భాషా, బూత్ ఇంచార్జి చందలూరి బాల కాశయ్య ఆధ్వర్యంలో బూత్ నెంబర్ 87లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమం అలాగే బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని పేర్కొన్నారు అనంతరం ప్రత్యేక యాప్ లో నమోదు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రుసుం ఖాజావలి, ఖలీల్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com




# కుర్చీలు ఫుల్. అధికారులు నిల్

**మండలంలోని వివిధ సచివాలయంలో అధికారులు నిర్లక్ష్య ధోరణి**
**ఉన్నతాధికారులు తనిఖీ నిర్వహించకపోవడంతో సచివాలయం ఉద్యోగస్తుల ఇష్టానుసారంగా తీరు**
**సచివాలయం ఉద్యోగస్తులు తీరుపై మండల ప్రజల ఆగ్రహం**



**బెల్లంకొండ జులై 21 పెన్ పవర్**

బెల్లంకొండ మండల వ్యాప్తంగా వివిధ సచివాలయాల్లో అధికారులు లేక కాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి మండలంలోని నాగిరెడ్డిపాలెం సచివాలయంలో ఒక్క అధికారులు లేకపోవడం గ్రామ ప్రజల అగ్రహం వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలో అధికారులు అరాకొర మాత్రమే వస్తున్నారు అదేమిటి అని అడుగుతుంటే పాత ఉద్యోగస్తులు బదిలీలపై వెళ్లారు. ఇంకా కొత్త ఉద్యోగస్తులు రాలేదు అనే సమాధానం ఎదురవుతున్నాయి సోమవారం గ్రీవెన్స్ కావడంతో వివిధ సచివాలయాలకు రైతులు అర్జీదారులు సచివాలయానికి క్యూ కట్టారు కానీ అక్కడ మాత్రం రైతులకు అర్జీదారులకు మాత్రం ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి మారుమూల మండలం కావటం అధికారులు ఎవరూ ఇటు కన్నెత్తి చూడకపోవడం కొందరు సచివాలయ ఉద్యోగస్తులకు వరంగా మారింది స్కూల్ విద్యార్థులకు క్యాస్ట్ ఇన్కమ్ వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన వారికి కూడా అవే ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నది ప్రభుత్వం ఎంతో సమర్థవంతంగా ప్రజలకు రైతులకు అధికారులు అందుబాటులో ఉండి వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలని చెబుతున్నప్పటికీ కొందరు అధికారులు అసలు విధులకు హాజరు కాకపోవటం మండల అధికారులు మాత్రం వివిధ సచివాలయం తనిఖీలకు వెళ్లకపోవడం ఆశ్చర్యం గురిచేస్తుంది ఏది ఏమైనప్పటికీ బెల్లంకొండ మండలం వ్యాప్తంగా వివిధ సచివాలయంలో అధికారులు మాత్రం నామమాత్రం గానే విధులు నిర్వహిస్తున్నది వాస్తవం అనేది మండల ప్రజలు అగ్రహ వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండల వ్యాప్తంగా అన్ని సచివాలయంలో తనిఖీ నిర్వహించి ప్రజలకు ఉద్యోగస్తులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

పెన్ పవర్
గుంటూరు। బాపట్ల। పల్నాడు



# వర్షం జోరు.. రైతుల హుషారు..

**వర్షపు జల్లులతో రైతులు రెడీ**
**ఇప్పటికే సిద్ధం చేసుకున్న పొలాలు**
**మండల వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు**

**బెల్లంకొండ జులై 21 పెన్ పవర్**

బెల్లంకొండ మండల వ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి వర్షాలు కురవడంతో రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు తమ పొలాలను దుక్కి దున్ని సిద్ధం చేసుకుని వరి నారులు పత్తి వివిధ సాగుకు తమ పొలాన్ని సిద్ధం చేసుకుని తమ పనిలో నిమగ్నమయ్యారు ఆగస్టులో సాగర్ నీరు కూడా విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటనతో మరింత ఆనందంలో వివిధ పంటలకు రెడీ అవుతున్నారు రైతు భరోసా కేంద్రాలు కూడా రైతులకు సంబంధించిన వివిధ విత్తనాలు యూరియా తదితర మందులను సబ్సిడీ ద్వారా ఇవ్వనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు రైతులు సకాలంలో తమ పంటలకు సంబంధించి మందులను పిచికారి చేసి ఎక్కువ దిగుబడి వచ్చేలాగా పంటలను వేసుకోవాలని సమితి అధికారులు తెలిపారు

# లిక్కర్ కేసులో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కూడా విచారించాలి

**రాచకొండ లక్ష్మయ్య.**





**పెన్ పవర్, గుంటూరు, జులై 21**

లిక్కర్ కేసులో కూడా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కూడా విచారించాలి అల్లిబిల్లి కంపెనీలుహవా లా .బంగారం దుబాయ్ ఆఫ్రికాలో రియల్ ఎస్టేట్ పెట్టుబడులను ఆరు నెలల్లో దర్యాప్తు ఒక కొలిక్కి తెచ్చారు, అంటే గొప్ప విషయమే కదా?? ఈ డి కేసు లో ఎంటర్ అయ్యి రెండు నెలలు అయినా పెద్దగా సౌండ్ లేదు.అదే ఢిల్లీ.ఛత్తీస్గఢ్ లో అత్యుత్సాహంగా పని చేస్తోంది.ఫైనాన్సియల్ డీల్స్ లో హెల్ప్ చేస్తుందో ఏమో తెలీదు.అప్పటి అబ్కారీ శాఖ మంత్రిని ఎందుకు వదిలేశారు, అనుకున్నా కానీ.ఈ నెల 21 రమ్మన్నారు, మాజీ మంత్రినారాయణ స్వామి సాయిరెడ్డి మొన్న హాజరు కావాలి.జైలుకు పంపుతారు,అనేమో.పదిరోజులు సమయం అడిగాడు. వాళ్ళ బాస్ తో మాట్లాడు కుని వస్తాడేమో మరి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ కాస్త లేట్ అవ్వచ్చేమో.జైలులో ఉంటే కోడికత్తి కేసులో కోర్టులో హాజరు పరచి కోడికత్తి శీను కి న్యాయం చేపిస్తారు అని నమ్ముతున్న. ఎలాగూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జైల్లో ఉంటేపాత సిబిఐ.ఈడి కేసులలో రోజువారీ హాజరు పై కూడా నిర్ణయం వస్తే ఇంకా బాగుటుంది అని నమ్ముతున్నాను జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య అన్నారు.

# మోదుగుల బసవపున్నారెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 21:**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన మోదుగుల బసవపున్నారెడ్డి ని;పీవీ పాలెం మండలం కోమలి గ్రామ వాసులు ఆయనను కలసి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలోనే కొనసాగుతూ అనేక కార్యక్రమాలు చేపట్టారని గతంలో పీవీ పాలెం మండలం ఎంపీపీగా పని చేసిన సమయంలో పీవీ పాలెం మండలం అభివృద్ధి చేశారని బసవపున్నారెడ్డి ఎంపిక పట్ల ఆయన గ్రామ వాసులు, అభిమానులు హర్షణ వ్యక్తం చేస్తున్నారు.బాపట్ల నియోజకవర్గంలో మొట్ట మొదటిసారిగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసిన సీనియర్ నాయకులు పార్టీ తొలినాళ్ల నుంచి పార్టీ పురోభివృద్ధి కోసం పని చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మోదుగుల బసవపున్న రెడ్డి మాట్లాడుతూ మాజి ముఖ్యమంత్రి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ముఖ్యంగా పార్టీ పెద్దలైన వై వి సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు మేరుగా నాగార్జున, లేళ్ళ అప్పిరెడ్డి,మాజీ శాసన సభ్యులు కోన రఘుపతి అందరూ కూడా పదవి రావడానికి సహకరించారని వారి అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తాను శక్తి వంచన లేకుండా నిరంతరం కృషి చేస్తానన్నారు. బాపట్ల పార్లమెంటు పరిధి లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత పటిష్టం చేసి పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతుగా ఎనలేని కృషి చేస్తానన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా మోదుగుల నియామకంపై బాపట్ల నియోజకవర్గంలోని ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువత నాయకులు క్రిష్ణ కిషోర్, కంచర్ల బెంజిమెన్,కంచర్ల బెంజిమెన్ ?కంచర్ల బాబురావు,జాలాది కోటేశ్వరరావు,మేక సురేష్, బొలిమేర ఇస్సాకు, నంగు గోవర్ధన్ రెడ్డి, శీలం పోలి రెడ్డి,అక్కల కృష్ణారెడ్డి, ఆంజనేయ రెడ్డి, అక్కల బాబు రెడ్డి, విష్ణుమూర్తి రెడ్డి, మారుప్రోలు శ్రీనివాస్ రెడ్డి, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డు చైర్మన్ టిడిపి కరీముల్లా, నాదెండ్ల మండలసొసైటీ అధ్యక్షులు నల్లమోతుహరిబాబులకు సత్కరించిన తూబాడుగ్రామ టిడిపి నాయకులు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 21:**

మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆశీస్సులతోపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమితులైన టిడిపి కరీముల్లా ను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గుమల్లి సాంబశివరావు ఆధ్వర్యంలో తుబాడు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం నాడు ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి శాలవ తో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.అదేవిధంగా నాదెండ్ల మండలం, నాదెండ్ల గ్రామానికి చెందిన నల్లమోతు హరిబాబు రెండవసారి నాదెండ్ల సొసైటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారికి కూడా శాలువాతో సత్కరించారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నాటి నుండి నియోజవర్గంలో పార్టీ అభ్యున్నతికి విశేషమైన కృషి చేస్తూ అంచలంచెలుగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహకా కార్యదర్శిగా పార్టీకి సేవలందిస్తూ వివిధ నియోజకవర్గాలకు పార్టీ పరిశీలకులుగా సేవలందించి పార్టీ గెలుపుకి కృషి చేసిన కరిముల్లా కు మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆశీస్సులతో మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియామకం కావడం పట్ల నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారని 4 దశాబ్దాలుగా పార్టీకి నిబద్ధతగా పనిచేసే కరిముల్లా మార్కెట్ యార్డ్ చైర్మన్ గా రైతులకు లబ్ధి చేకూరేవిధంగాసేవలందించాలని,భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు, పార్టీకి క్రమశిక్షణతో పని చేస్తే పదవులు వాట అంతట అవే వస్తాయని మన ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఎప్పుడూ చెప్తూ ఉంటారని దానికి నిదర్శనమే నేడు మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, అదేవిధంగా నాదెండ్ల సొసైటీ అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన నల్లమోతు హరిబాబులే నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ,మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు,తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ అజారుద్దీన్,ఐ టి డి పి నాయకులు మహమ్మద్ రఫీ. తెలుగు యువత నాయకులు షేక్ కరిముల్లా,గోపాలం నాగేశ్వరావు,తన్నీరు పుల్లారావు , తదితరులు ఉన్నారు.

# తాళాలు పగల కొట్టి బంగారం, వెండి ఆభరణాలు దోచుకెళ్లారు...

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 21**

యడ్లపాడు : మండల పరిధిలోని మైదవోలు గ్రామానికి చెందిన బండారు వరలక్ష్మి 13.07.2025 తేదీన తన కుమారుల వద్దకు వెళ్లేందుకు హైదరాబాద్‌కు వెళ్లారు.వెళ్లే సమయంలో ఇంటికి తాళం వేసి వెళ్లారు.అనంతరం 19.07.2025 తేదీన,పక్కింటి వారు ఇంటి డోర్లు తెరిచి ఉన్నట్టు సమాచారం అందించగా,ఆమె వెంటనే హైదరాబాద్ నుండి బయలుదేరి వచ్చి పరిశీలించగా,ఇంటి తలుపులు పగలగొట్టి కనిపించి,బీరువా పగలగొట్టి అందులో ఉన్న 4 గ్రాముల బంగారు ఆభరణాలు,40 గ్రాముల వెండి ఆభరణాలు మరియు 30 వేల నగదు దొంగిలించబడి ఉన్నట్లు గుర్తించారు.ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా వారు వచ్చి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ విషయంపై వెంటనే స్పందించిన ఎస్సై శివరామకృష్ణ ఎడ్లపాడు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగినది అని ప్రాథమిక ఆధార సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



# సీఎం చంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి

## 6 కోట్లు విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే.

## చలంచర్ల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం.






**కావలి: పెన్ పవర్- (ఆర్సీ ఇంచార్జ్ )జులై 21**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనానుభవంతోనే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారని వివరించారు. సోమవారం కావలి రూరల్ మండల పరిధిలోని చలంచర్ల పంచాయతీలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తో కలిసి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చలంచర్ల పంచాయతీలో రూ.6 కోట్ల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ తల్లికి వందనం, పింఛన్లు వంటి పథకాల అమలుపై ప్రజలను అడిగి వారి అభిప్రాయాలు సేకరించారు. సీఎం చంద్రబాబు పాలన బాగుందా అని తెలుసుకున్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి.. వారి సమాధానాలపై హర్షం వ్యక్తం చేశారు. ఇంకా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయని ఆరా తీశారు.

ఇంటింటికి తెలుగుదేశం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత చంద్రబాబు కే దక్కుతుందన్నారు. ఈ ఏడాది కాలంలో 20 సార్లు ఢిల్లీ వచ్చిన సీఎం.. ఒక్క క్షణం కూడా తీరిక లేకుండా పనిచేస్తున్నారని వివరించారు. నిత్యం కేంద్ర మంత్రులను కలుస్తూ.. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులను సాధిస్తుంటారని పేర్కొన్నారు. ఇంతలా కష్టపడి పనిచేసే సీఎం పాలనలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. కావలి అభివృద్ధికి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఎంతో కష్టపడుతున్నారని, ఈ రోజు దాదాపు 6 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కావలి నియోజకవర్గం తన సొంత ప్రాంతమని, ఈ ప్రాంత అభివృద్ధికి తప్పకుండా కట్టుబడి ఉన్నామన్నారు. బిపిసిఎల్, దగదర్తి ఎయిర్‌పోర్ట్ వంటి ప్రాజెక్టులతో కావలిలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ప్రజలను పేరు పెట్టి పిలవడం అమితానందాన్ని ఇస్తోందన్నారు. 2018లో చలంచర్ల గ్రామంలో విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ పెట్టామని, నాటి నుంచి నేటి వరకు నిరంతరాయంగా పనిచేస్తోందన్నారు. గ్రామంలో ప్రజల ఆప్యాయతానురాగాలు మర్చిపోలేమని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాదాపు 200 వాటర్ ప్లాంట్లను స్థాపించామని పేర్కొన్నారు. కావలి అభివృద్ధి గురించి ఎమ్మెల్యే కృష్ణారెడ్డితో చర్చించానని, కచ్చితంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దుతామన్నారు. ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో చలంచర్ల గ్రామం తనను అక్కున చేర్చుకుందని, అందుకే గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టామన్నారు. ఇంకా అనేక పనులు పూర్తి చేయాల్సి ఉందని చెప్పారు. చలంచర్ల రోడ్డు నిర్మాణం పూర్తయిందని, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీరు ఇస్తున్నామన్నారు. సిరిపురంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో లో వోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో కలిసి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామన్నారు. ఎంపీ వేమిరెడ్డి కి పబ్లిసిటీ అంటే నచ్చదని, విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేస్తూ అందరిని ఆదుకుంటారన్నారు. 2018లో ఈ గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి తాగునీరు అందించారని గుర్తు చేశారు. కావలి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల వెంకటరావు, నాయుడు రాంప్రసాద్, ఛాగంటి వెంకటేశ్వర్లు, గుర్రం సునీల్, బూత్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ నేత్రదానం



**కావలి : పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) జులై 21**



కావలి పట్టణం వైకుంఠపురంకి చెందిన మెతుకు అలకనందా ( 59 ) ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు వారి స్వగృహము నందు మరణించారు. ఆమె నేత్రాలను కావలి రెడ్‌క్రాస్ సభ్యుడు ఏజె మల్లేశ్వరరావు ప్రేరణతో ఆమె భర్త మెతుకు కోటయ్య నేత్రదానానికి అంగీకరించారు. కావలి రెడ్ క్రాస్ నేత్రదాన విభాగం పర్యవేక్షకురాలు ఎలింద్ర శ్రీవాణి అలకానంద నేత్రాలను నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి దానం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఆమె కార్నియా లను ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ టెక్నీషియన్ సునీల్ సేకరించారు. కుటుంబసభ్యులకు మల్లేశ్వరరావు నేత్రదాన నేత్రదాన ప్రశంసాపత్రాన్ని అందచేసారు. మరణానంతరం నేత్రదానం చేయుట వలన మరో ఇద్దరికీ చూపు కల్పించవచ్చని, నేత్రదానాన్ని కుటుంబ సంప్రదాయంగా పాటించాలని ఇలింద్ర శ్రీవాణి పేర్కొన్నారు. ఇది కావలి రెడ్ క్రాస్ ద్వారా జరిగిన 138వ నేత్రదానమని కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ తెలిపారు.

## ఎఫ్.ఆర్.ఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి- సిఐటియు, ఐ. ఎఫ్.టి.యు




**శ్రీకాళహస్తి పెన్ పవర్, జూలై 21:**

తొట్టంబేడు మండల కేంద్రంలోని స్థానిక మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయం ఆవరణలో సోమవారం మహిళ శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రజలు అందుకుంటున్న సేవలను పొందుటకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముఖ గుర్తింపు విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సిఐటియు, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్లు నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు, ఐఎఫ్టియు నాయకులు పెనగడం గురవయ్య, జాకీర్ సంయుక్తంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళ శిశు సంక్షేమ శాఖ ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని నిలిపివేయాలనే దురుద్దేశంతోనే ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని మండిపడ్డారు. అలాగే ఈ విధానం వలన గర్భిణీలు, బాలింతలు, ఆరు నెలల పసికందుల నుండి మూడు సంవత్సరాల వయసు గల పిల్లలకు అంగన్వాడీలు ఇంటి వద్దనే అందించే పౌష్టికాహారం అందుకుండా పోతుందని అన్నారు. అలాగే గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లల ఫోటో లు యాప్ లో పొందుపరచకపోతే అంగనవాడి వర్కర్లను ఉద్యోగాల నుండి తొలగిస్తామని అధికారులు బెదిరించడం గమనార్హం. నిత్యం ప్రజల కోసం సేవలందిస్తున్న అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వం అందించే ప్రతి ఒక్క సంక్షేమ పథకం వారికి అందేలా చర్యలు తీసుకోవాలని సిఐటియు, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గంధం మణీ, అంగన్వాడీ వర్కర్లు రేవతి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి బి సి జనార్ధన్ రెడ్డి తో కలిసి సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్.పాశిం



**గూడూరు, పెన్ పవర్, జూలై 21:**

సూపరిపాలనలో తొలి అడుగు 14వ రోజు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గూడూరు పట్టణం 4వ వార్డులోని జనార్ధన్ రెడ్డి కాలనీ ప్రాంతంలో పెంచలకోన ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ తానంకి నానాజీ తో కలిసి, గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించారు. ప్రభుత్వం తూనిక తప్పని విధంగా పనిచేస్తోందని, ప్రతి ఒక్కరి సమస్యపై పట్టుదలతో స్పందిస్తున్నదని ఎమ్మెల్యే డా. సునీల్ కుమార్ తెలిపారు.

## శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యుల్ని కలిసిన మాసారపు సుబ్బయ్య



**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 21**

తిరుపతి పద్మావతి అతిథి గృహంలో గిరిజన సంక్షేమ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు. గుమ్మడి.సంధ్యారాణి మేడం గిరిజన శాఖ అధికారులతో మీటింగ్ జరిగినది, ఈ మీటింగ్ లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ గిరిజన సలహా మండలి సభ్యులు మాసారపు సుబ్బయ్య పాల్గొనడం జరిగినది.

## రథంపై ఊరేగిన శ్రీసుబ్రహ్మణ్యస్వామి

**శ్రీకాళహస్తి పెన్ పవర్, జూలై 21 :**

శ్రీకాళహస్తీశ్వర ఆలయంలోని చెంగల్రాయ స్వామి ఆలయంలో ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం రథోత్సవాన్ని అధికారులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను వివిధ రకాల పుష్పాలు, ఆభరణాలతో సుందరంగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం స్వామివారిని రథ మండపంపై ఆసీనులు గావించి పురవీధులలో ఊరేగించారు.



## కొండూరు పంచాయతీలో దైవ పూజల చాటున జరిగే క్షుద్ర పూజలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### వందవాకం నాగరాజు సిపిఐ(యం) జిల్లా కార్యదర్శి

**సూళ్లూరుపేట, పెన్ పవర్, జూలై21**

తిరుపతి జిల్లా తడ మండలం, కొండూరు గ్రామపంచాయతీ నేషనల్ హైవే ని ఆనుకొని ఉన్న ఓం శ్రీ జగత్ చాముండేశ్వరి శక్తిపీఠం లో రకరకాల క్షుద్ర పూజలు, శబ్దాలు, శక్తిపీఠం చుట్టుపక్కల క్షుద్ర పూజలు చేసిన తర్వాత నిమ్మకాయలు, టెంకాయలు పసుపు కుంకుమ తో కొండూరు గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని సిపిఐ(యం) జిల్లా కార్యదర్శి వందవాకం నాగరాజు తెలిపారు. ఈ విషయమై అనేక సార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన, అధికారులు బోర్డులు పెట్టిన, పూజారి మాత్రం ఆ ప్రాంగణాన్ని వదిలి పోలేదు. ఆ ఆవరణంలో ఉండే కొండూరమ్మ గ్రామ దేవతే మాకు చాలు, మాకు ఎటువంటి శక్తి పీఠాలు అవసరం లేదని పూజారికి చెప్పిన వినలేదని గ్రామస్తులు తెలిపారని, మహిళలు, పురుషులు, ఫోటోలు ఉన్నాయని, ఆయుర్వేదిక మందులు కూడా వాడుతున్నారని, కొండూరు గ్రామంలో ఈమధ్య చాలామందికి మరణం సంభవించి చనిపోయారని, ఇలా జరగటంతో కొండూరు గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని సిపిఎం (యం) నాయకులు తెలిపారు. ఆదివారం కొండూరు గ్రామస్తులు శక్తి పీఠాన్ని ధ్వంసం చేసినప్పుడు అధికారులు వారం రోజులు సమయం అడిగారని, కాబట్టి ఈ వారం రోజుల్లో ఆ శక్తిపీఠాన్ని పూర్తిగా తీసి వేయించి కొండూరు గ్రామ ప్రజల భయాన్ని పోగొట్టాలని సిపిఐ(యం) పార్టీ తరపున తెలియజేస్తున్నామని హెచ్చరించారు. పై కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షులు సుధాకరరావు, మండల సిఐటియు కార్యదర్శి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.







## ఏపీఎండీసీ ద్వారా అప్పులు ప్రమాద ఘంటికలు: తిరుపతి ఎంపీ గురుమూర్తి

### పార్లమెంటు వేదికగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాజ్యాంగ, ఆర్థిక ఉల్లంఘనలు.




**తిరుపతి/పెన్ పవర్/జూలై 21**

రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపిఎండిసి), రూ.9 వేల కోట్ల విలువైన నాన్-కన్వర్టబుల్ డిబెంచర్లు జారీ చేసింది. ఈ డిబెంచర్లకు సంబంధించి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యక్ష డెబిట్ ఆదేశం ద్వారా ఒక ప్రైవేట్ డిబెంచర్ ట్రస్టీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానా నుండి నేరుగా నిధులను తీసుకునే అధికారం కల్పించబడిందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ప్రత్యేక అధికరణ 377 ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశం పలు ప్రశ్నలను లేవనెత్తుతోందని, రాష్ట్ర ఖజానా నుండి నిధులను ఉపసంహరించుకోవడానికి శాసనసభ ఆమోదం తప్పనిసరి అని నిర్దేశించే రాజ్యాంగంలోని ఆర్టికల్ 203, 204 లను ఈ ఆదేశం బైపాస్ చేస్తుందని కేంద్ర ప్రభుత్వం అంగీకరిస్తుందా అని ప్రశ్నించారు. అలాగే, ఈ డిబెంచర్ల ద్వారా వచ్చిన నిధులు మైనింగ్ లీజులకు ప్రతిఫలంగా రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి మళ్లించబడుతున్నాయి, ఇది వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం అప్పు చేయడంతో సమానమన్నారు. కేంద్ర ప్రభుత్వం ముందస్తు అనుమతి లేకుండా రాష్ట్రాలు అప్పు చేయకూడదని నిర్దేశించే ఆర్టికల్ 293(3) నియమావళిని ఉల్లంఘించడం కాదా అని కూడా ప్రశ్నించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 203, 204, 293(3)ల నియమావళిని పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని తిరుపతి ఎంపీ గురుమూర్తి డిమాండ్ చేసారు.

# రూ.2 కే షర్ట్.. ఇన్ స్టా రీల్ వైరల్.. ఓనర్ పరార్.. ఏం జరిగిందంటే.?




**హైదరాబాద్ పెన్ పవర్:** సోషల్ మీడియాలో జరిగే ప్రచారాల సంగతి తెలిసిందే. అందులో ఏది వాస్తవమో, ఏది అవాస్తవమో తెలుసుకునేసరికి వ్యవహారం చేతులు దాటిపోతుంటుందని అంటారు. ఈ క్రమంలో ఓ బట్టల వ్యాపారి అత్యుత్సాహంతోనో.. లేక, బిజినెస్ టెక్నిక్ లో భాగంగానో ఓ ప్రకటన చేశారు. అది కాస్తా స్థానికంగా సంచలనంగా మారడంతో.. వ్యవహారం చినిగి చేటయ్యి.. పోలీసుల ఎంట్రీ వరకూ వెళ్లింది.అవును... సోషల్ మీడియా వచ్చిన తర్వాత చాలా మంది రూపాయి ఖర్చు లేకుండా పబ్లిసిటీ చేసుకునే పనుల్లో బిజీగా ఉంటున్నారు. అయితే అందులో కొన్ని సహేతుకంగా ఉండటంతో సక్సెస్ అవుతుంటే.. మరికొన్ని మాత్రం తేడా కొట్టి మొదటికే మోసం తెస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా రూ.2 కే షర్ట్ అని ప్రకటించిన షాప్ యజమానికి షాక్ తగిలింది.వివరాల్లోకి వెళ్తే... మెదక్ జిల్లా నర్సాపూర్ లోని ఓ బట్టల షాపు యజమాని.. తాజాగా ఇన్ స్టాగ్రామ్ లో ఓ రీల్ పోస్ట్ చేశారు. ఇందులో భాగంగా.. కేవలం 2 రూపాయలకే షర్ట్ అంటూ ఇన్ స్టాగ్రామ్ లో ప్రచారం చేశాడు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి 11 గంటల 10 నిమిషాల వరకూ మాత్రమే ఈ ఆఫర్ అని ఓ కండిషన్ కూడా పెట్టాడు.దీంతో.. దీనికి సంబంధించిన పోస్ట్ ని నెటిజన్లు తెగ షేర్ చేసుకున్నారంట. దీంతో.. సోమవారం ఉదయం 11 గంటలకంటే ముందే షాపు వద్దకు యువకులు క్యూ కట్టారు. దీంతో... పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. ఈ సమయంలో పెద్ద తోపులాటే జరిగింది. దీంతో ఆ షాపు యజమాని బెంబేలెత్తిపోయాడు. ఏదో అనుకుంటే ఇంకేదో అయ్యిందన్నట్లుగా పరిస్థితి మారింది.దీంతో... షాపు క్లోజ్ చేసి పరారయ్యాడు. దీంతో... షాపు ముందు యువకులు పెద్ద ఎత్తున గుమిగూడి హల్ చల్ చేశారు! ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న పోలీసులు ఎంట్రీ ఇచ్చారు. ఆ షాపు వద్ద గుమిగూడిన యువకులను చెదరగొట్టారు. అనంతరం ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని, షాప్ ఓనర్ కోసం గాలిస్తున్నారని తెలుస్తోంది.

# వారిపై మంత్రి రామ్మోహన్ నాయుడికి అంత కోపం ఎందుకంటే..!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవల అహ్మదాబాద్ లో జరిగిన ఎయిరిండియా ఘోర విమాన ప్రమాదంతో దేశం ఒక్కసారిగా తీవ్ర దిగ్భ్రాంతికి గురైన సంగతి తెలిసిందే. ఆ విషాదం నుంచి బాధిత కుటుంబాలు ఇంకా తేరుకోలేకపోతున్నాయి. మరోవైపు ఈ ఘటనపై ఏఏఐబీ దర్యాప్తు చేస్తోంది.. ఇప్పటికే ప్రాథమిక నివేదిక విడుదల చేసింది. ఈ సమయంలో.. ఈ ప్రమాదంపై విదేశీ మీడియా రకరకాల కథనాలు వండి వార్చేస్తోంది.ప్రధానంగా... అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి పైలట్లే కారణం అన్నట్లుగా రకరకాల కథనాలు ప్రసారం చేస్తోంది. ఈ నేపథ్యంలో దీనిపై ఇప్పటికే భారత పైలట్ల సమాఖ్య స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యింది. క్షమాపణలు చెప్పాలంటూ అంతర్జాతీయ మీడియా సంస్థలకు లీగల్ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పార్లమెంట్ సాక్షిగా పాశ్చాత్య మీడియాపై మంత్రి రామ్మోహన్ నాయుడు మండిపడ్డారు.

అవును... ఈ రోజు నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో... ఇటీవల అహ్మదాబాద్ లో చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాదంపై రాజ్యసభలో చర్చ జరిగింది. దీనిపై విపక్షాలు అడిగిన ప్రశ్నలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు సమాధానమిచ్చారు. ఈ నేపథ్యంలోనే... ఈ ప్రమాదంపై విదేశీ మీడియాపై మండిపడ్డారు.

ఈ సందర్భంగా స్పందించిన రామ్మోహన్ నాయుడు... అహ్మదాబాద్ లో చోటుచేసుకున్న ఎయిరిండియా విమాన ప్రమాద ఘటనపై ప్రాథమిక నివేదిక వచ్చిందని.. దాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. అయితే.. ఈ దర్యాప్తుపై తుది నివేదిక వచ్చాకే మరిన్ని వివరాలు తెలుస్తాయని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ ప్రమాదంపై ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్విస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) పారదర్శకంగా దర్యాప్తు జరుపుతోంది కానీ, ఈలోపే విదేశీ మీడియా అసత్య ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు సొంత అభిప్రాయాలు చెప్పకూడదని.. నిబంధనల ప్రకారమూ, అంతర్జాతీయ ప్రోటోకాల్ కు అనుగుణంగానే దీనిపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.ఇదే క్రమంలో... ప్రమాదానికి గురైన ఎయిరిండియా విమానంలోని బ్లాక్ బాక్స్ ల నుంచి డేటాను విజయవంతంగా సేకరించామని చెప్పిన కేంద్రమంత్రి... ప్రమాద సమయంలో విమానంలో ఏం జరిగిందన్నది తుది నివేదిక వచ్చిన తర్వాత మాత్రమే తెలుస్తుందని అన్నారు. అప్పటివరకు దర్యాప్తు ప్రక్రియను ప్రతిఒక్కరూ గౌరవించాలని కోరుతున్నట్లు తెలిపారు.

# నిధుల గోస.. ఎమ్మెల్యేల గుసగుస.. !

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎస్.... మీరు చదివించి కరెక్టే. రాష్ట్రంలో ఎమ్మెల్యేలు చాలా మంది.. పార్టీలకు అతీతంగా ఇదే విషయం చర్చిస్తున్నారు. ఏడాది అయినప్పటికీ.. నియోజకవర్గాలకు అభివృద్ధి నిధుల గురించి ప్రభుత్వం ఇప్పటి వరకు చర్చించడం లేదు. పైగా.. ఆర్థిక పరిస్థితులు బాగోలేదని చెబుతోంది. వాస్తవానికి ఎమ్మెల్యేలకు నియోజకవర్గం అభివృద్ధి నిధులు కేటాయించాలి. ఇది నిబంధన కూడా. కానీ.. ఏడాది కాలం దాటిపోయాక కూడా.. ఇప్పటి వరకు చంద్రబాబు నిధుల గురించిఎక్కడా ప్రస్తావించడం లేదు.దీంతో ప్రస్తుతం 50 వరకు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు పర్యటించి.. సుపరిపాలనలో తొలి అడుగు కార్య క్రమం నిర్వహించినప్పుడు.. స్థానికంగా.. ఉన్న సమస్యలపై ప్రజల నుంచి విమర్శలతోపాటు ప్రశ్నలు కూడా వస్తున్నాయి. గత ఎన్నికలలో తమ ప్రాంతంలో విద్యుత్ స్థంభాలను ఏర్పాటు చేస్తామన్నారని. .కానీ ఇప్పటికీ ఈ సమస్య పరిష్కారం కాలేదని చెప్పుకొచ్చారు. దీనిపై ఓ ఎమ్మెల్యే మౌనం వహించారు. ఇది చిన్నదే అయినా.. చేసేందుకు నిధులులేవు.గత 2014-19 మధ్య చంద్రబాబు నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించారు. ప్రతి ఆరుమాసాలకు కనీసంలో కనీసం 2 కోట్ల రూపాయల వరకు వెచ్చించారు. అయితే.. ఇప్పుడు ఆ మాటేలేదు. వైసీపీ హయాంలోనూ.. ఇలానే జరిగింది. ముందు అసెంబ్లీ వేదికగా అప్పటి సీఎం జగన్.. ప్రతి నియోజకవర్గానికి రూ. 50 కోట్ల వరకు నిధులు ఇస్తామని.. చంద్రబాబు నియోజకవర్గం కుప్పానికి కూడా నిధులు ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించారు. చివరకు ఎవరికీ.. రూపాయి నిధులు ఇవ్వలేదు. దీనికి కారణం.. ప్రజలకు ఇస్తున్న సంక్షేమానికే నిధులు సరిపోవడం లేదని తేల్చడమే.కట్ చేస్తే.. ఇప్పుడు కూడా అదే పరిస్థితి నెలకొందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఒకవైపు సంక్షేమం.. మరోవైపు.. కేంద్రం నుంచి తెస్తున్న నిధులతో ప్రభుత్వమే నేరుగా రహదారుల నిర్మాణం చేపట్టడంతో ఇక, నేరుగా ఎమ్మెల్యేలకు నిధులు ఎందుకు? అన్న ధోరణిలో ప్రభుత్వం వ్యవహరిస్తోందన్న గుసగుస వినిపిస్తోంది. బహుశ అందుకే కాబోలు.. గుడివాడ, నెల్లూరు రూరల్, పరుచూరు నియోజకవర్గాల్లో ఇతర మార్గాల్లో నిధులు సేకరించి పనులు చేస్తున్నారు. మరి ఇదే పద్ధతి అన్ని నియోజకవర్గాల్లోనూ సాగితే ఎలా? అనే ప్రశ్న తలెత్తుతోంది.

# హస్తినలో ఆంధ్రా రాజకీయం... జగన్ ముందు రెండు ఆప్షన్స్!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు లిక్కర్ స్కామ్ కేసు తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ప్రధానంగా వైసీపీ ఎంపీ, ఆ పార్టీ కీలక నేత మిథున్ రెడ్డిని సిట్ అధికారులు అరెస్ట్ చేయడం, కోర్టు ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించడంతో ఈ వ్యవహారం మరింత హాట్ టాపిక్ గా మారింది. ఈ నేపథ్యంలో జగన్ రెండు రకాల ఆలోచనలు చేస్తున్నారని తెలుస్తోంది.అవును... ఏపీ రాజకీయాల్లో లిక్కర్ స్కామ్ కేసు తీవ్ర చర్చనీయాంశంగా మారిన వేళ, వైసీపీలోని కీలక నేతలు వరుసగా అరెస్టులు అవుతున్న వేళ.. జగన్ కీలక చర్చలు జరుపుతూ సమాలోచనలు చేస్తున్నారని అంటున్నారు. ఇందులో భాగంగా.. హస్తిన వెళ్లి కేంద్రంలోని పెద్దలతో చర్చలు జరపడం ఒకటి కాగా... సుప్రీంకోర్టు మెట్లెక్కడం మరొకటని అంటున్నారు.వాస్తవానికి లిక్కర్ కేసులో మిథున్ రెడ్డి కంటే ముందు 11 మందిని అధికారులు అరెస్ట్ చేశారు. అప్పటివరకూ పెద్దగా ఈ విషయం హాట్ టాపిక్ గా మారినట్లు కనిపించలేదని అంటున్నారు! అయితే.. మిథున్ రెడ్డి అరెస్ట్ అనంతరం హాట్ టాపిక్ గా మారింది. పైగా సిట్ ఛార్జ్ షీట్ లో పలుమార్లు జగన్ పేరు ప్రస్థావించడంతో ఈ విషయం వైరల్ గా మారింది.దీనికి తోడు... ఇప్పటివరకూ అరెస్టు అయినవన్నీ చిన్న తిమింగలాలు అని.. అసలైన అతిపెద్ద తిమింగలం త్వరలో అరెస్ట్ కాబోతుందంటూ మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీజేపీ నేతలు వరుసగా సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ శ్రేణుల్లోనూ ఆందోళన నెలకొందనే చర్చ తెరపైకి వచ్చింది.ఈ సమయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్.. పార్టీ ముఖ్య నేతలతో కీలక మంత్రాంగం చేశారని తెలుస్తోంది. ఇందులో భాగంగా.. తొలి ప్రయత్నంగా ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించినట్లు సమాచారం! ఈ క్రమంలో... తానే స్వయంగా వెళ్లి ఢిల్లీలో ఈ కేసుల గురించి ఫిర్యాదు చేయాలని, కేంద్రంలోని పెద్దలకు వివరించాలనే యోచనలో ఉన్నారని అంటున్నారు.అదే విధంగా ఢిల్లీ కేంద్రంగా తన అయిదేళ్ల కాలంతో పాటుగా 2014-19 మధ్య కాలంలో జరిగిన మద్యం లావా దేవీల గురించి వివరించాలని జగన్ భావిస్తున్నారని తెలుస్తోంది. ఇదే సమయంలో కూటమి ఏడాది పాలనలో ఏపీలో మద్యం ఏరులై పారుతుందని.. బెల్ట్ షాపుల వ్యవహారం గురించి ఫిర్యాదు చేయాలని నిర్ణయించుకున్నట్లు చెబుతున్నారు. పైగా... హస్తినలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతున్న ఈ సమయంలో వెళ్తే కలవాలనుకుంటున్న నేతలంతా అందుబాటులో ఉండే అవకాశం ఉందని పలువురు నేతలు జగన్ కు సూచించినట్లు చెబుతున్నారు. పార్లమెంట్ లోనూ ఏపీలో కేసుల వ్యవహారం పైన ప్రస్తావించాలని వైసీపీ ఎంపీలు భావిస్తున్నారని అంటున్నారు. అయితే... కేంద్రంలోనూ టీడీపీ కీలక భాగస్వామిగా ఉండటంతో జగన్ ఈ ఫిర్యాదుల వ్యవహారంపై మంగళవారం అంతిమ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు... ముందుగా ఈ కేసుల విషయంలో సుప్రీంకోర్టుకు వెళ్లాలనే ఆలోచన పైన కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై

సీనియర్ న్యాయవాదులతో చర్చలు జరుపుతున్నట్లు చెబుతున్నారు. మరోవైపు పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఏపీలో గత ప్రభుత్వ హయాంలోని లిక్కర్ స్కామ్ అంశాన్ని లేవనెత్తుతామని టీడీపీ ఎంపీలు చెబుతున్నారు. ఈ విషయంలో వదిలిపెట్టేది లేదని ఏపీ బీజేపీ నేతలు స్టేట్ మెంట్లు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో హస్తిన కేంద్రంగా ఏపీ రాజకీయం ఎలాంటి మలుపులు తిరగబోతుందనేది వేచి చూడాలి.

# జయహో భారత్.. ఐఎంఓ పోటీల్లో 7వ ర్యాంక్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాలోని సన్షైన్ కోస్ట్‌లో జరిగిన ప్రతిష్టాత్మక 66వ అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్ (%×మీ%)లో భారతదేశం అద్భుతమైన ప్రదర్శనతో సత్తా చాటింది. మొత్తం 110 దేశాలు పాల్గొన్న ఈ గణిత మహాసంగ్రామంలో భారత్ 7వ స్థానం దక్కించుకుని, ప్రపంచ గణిత రంగంలో తన మేధస్సును మరోసారి నిరూపించుకుంది.

ఆరుగురు ప్రతిభావంతులైన విద్యార్థులతో కూడిన భారత జట్టు మొత్తం 6 పతకాలను సాధించి దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చింది. వీరిలో ముగ్గురు విద్యార్థులు స్వర్ణ పతకాలు , ఇద్దరు విద్యార్థులు రజత పతకాలు , ఒకరు కాంస్య పతకం సాధించారు. భారత్‌కు కేటాయించిన గరిష్ట స్కోరు 252లో, మన విద్యార్థులు 193 స్కోర్‌తో ఆకట్టుకున్నారు.%×మీ% చరిత్రలో భారత్‌కు మూడు స్వర్ణ పతకాలు లభించడం ఇది రెండోసారి కావడం విశేషం. ఇంతకుముందు 1998లో మొదటిసారి ఈ ఘనతను సాధించింది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత ఈ ఫీట్‌ను మళ్లీ సాధించడం భారత గణిత విద్యార్థుల నిరంతర కృషికి, అంకితభావానికి నిదర్శనం.ఈ అద్భుతమైన విజయం వెనుక విద్యార్థుల అవిశ్రాంత కృషి, టీచర్ల చక్కటి మార్గనిర్దేశం, తల్లిదండ్రుల నిరంతర మద్దతు ఉన్నాయని జాతీయ స్థాయి అకాడమీలు ప్రశంసించాయి. ఈ విజయం భారత యువతలో గణితం పట్ల ఆసక్తిని మరింత పెంచుతుందని, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ విజయాలకు మార్గం సుగమం చేస్తుందని ఆశిస్తున్నారు.ప్రపంచ గణిత రంగంలో భారత మేధో సంపత్తికి మరోసారి గుర్తింపు తెచ్చిన ఈ యువ మేధావులకు యావత్ దేశం తరపున శుభాకాంక్షలు! వారి భవిష్యత్తు మరింత వెలుగులు చిందించాలని ప్రతి భారతీయుడూ మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాడు.

# విజయసాయిరెడ్డి షాకింగ్ ట్వీట్...పొలిటికల్ వైరల్



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ పునాదుల నుంచి ఉంటూ జగన్ కి చేదోడు వాదోడుగా మెలిగిన విజయసాయిరెడ్డి ఇపుడు మాజీ పొలిటీషియన్. ఆయన ఆరేడు నెలల క్రితం వైసీపీని వీడారు. ఆ పార్టీ పార్టీ సభ్యత్వం తో పాటు రాజ్యసభ సీటుని ఇంకా మూడున్నరేళ్ల పదవీ కాలం ఉండగానే వదులుకున్నారు.ఇక ఆయన బీజేపీలో చేరుతారని ఆ మధ్యన పుకార్లు షికారు చేశాయి. ఇక ఆయన వైసీపీకి ఎదురు నిలిచారు. ఒక దశలో జగన్ కోటరీ మీద తీవ్ర విమర్శలు చేస్తూ వచ్చారు ఇపుడు చూస్తే సైలెంట్ అయ్యారు. గత కొంతకాలంగా ఆయన ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పొలిటికల్ ట్వీట్ అయితే ఒక్కటి కూడా రాలేదు. కానీ సడెన్ గా మాత్రం ఆయన షాకింగ్ ట్వీట్ వేసారు.


అది కూడా పొలిటికల్ గా వైరల్ అయ్యేలా ఆ ట్వీట్ ఉంది. ఇంతకీ విజయసాయిరెడ్డి చూస్తే విజయసాయిరెడ్డి బిగ్ ట్విస్ట్ ఇచ్చారే అన్నట్లుగానే ఉంది. సోమవారం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పుట్టిన రోజు. ఆయన పుట్టిన రోజుని కాంగ్రెస్ అగ్ర నేతలు అంతా ఘనంగా నిర్వహించారు. రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ సహా కాంగ్రెస్ ఎంపీలు అంతా కలిసి ఆయన చేత కేక్ కట్ చేయించారు.సరిగ్గా ఇదే సందర్భంలో విజయసాయిరెడ్డి ఊహించని విధంగా ఖర్గేకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. దేశంలోనే సీనియర్ మోస్ట్ పొలిటీషియన్లలో ఒకరు ఆయన అని కితాబు ఇచ్చారు ఆయనకు మంచి ఆరోగ్యం కలగాలని దేశానికి మరింతగా సేవ చేయాలని కోరుకుంటున్నట్లుగా ట్వీట్ లో పేర్కొన్నారు.

ఇక పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం అయిన నేపథ్యంలో సజావుగా సమావేశాలు సాగాలని విజయసాయిరెడ్డి కోరుకున్నారు. నిర్మాణాత్మకంగా సమావేశాలు సాగాలని ఆటంకాలు లేకుండా ఉండాలని ఆశించారు. అంతే కాదు చర్చల ద్వారా ప్రభుత్వాన్ని జవాబుదారీగా చేసినపుడే ప్రజాస్వామ్యం ఉత్తమంగా పనిచేస్తుందని కూడా ఆయన సూచించడం విశేషం.పార్లమెంట్ లో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ కి ఆయన ఈ సూచన చేయడం విశేషం అని అంటున్నారు.

ఇక విజయసాయిరెడ్డి రాజకీయాలకు దూరంగా ఉన్నా ఆయన ఏదో నాటికి తిరిగి వైసీపీలో చేరుతారని కూడా పుకార్లు సాగుతున్నాయి. ఈ క్రమంలో ఆయన సైలెంట్ గా ఉంటూనే కాంగ్రెస్ అధ్యక్షుడుకి గ్రీట్ చేయడం విశేషం.కాంగ్రెస్ అంటే అంత ఎత్తున లేచే వైసీపీలో నిన్నటి దాకా పనిచేసిన నాయకుడిగా విజయసాయిరెడ్డి ఉన్నారు. కాంగ్రెస్ పెట్టిన కేసుల వల్ల ఆయన కూడా జగన్ తో పాటు 16 నెలల పాటు జైలు జీవితాన్ని అనుభవించారు. కాంగ్రెస్ ని ఆయన కూడా వైసీపీలో ఉన్నపుడు పూర్తిగా వ్యతిరేకించడమే కాకుండా ఎండగడుతూ వచ్చారు.ఇక ఆయన జాతీయ రాజకీయాలలో చూస్తే బీజేపీ పెద్దలకు బహు దగ్గర అయ్యారు. వారితో సన్నిహిత సంబంధాలు నెరిపారు. ఆయన రాజ్యసభలో వైసీపీ ఫ్లోర్ లీడర్ గా ఉండగా అనేక సందర్భాలలో చర్చల సందర్భంగా కాంగ్రెస్ నే విమర్శిస్తూ వచ్చిన సంగతినీ అంతా చూశారు కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తూ బీజేపీకి అనుకూలంగా ఆయన పెద్దల సభలో గళం విప్పడమూ జరుగుతూ వచ్చింది.ఇక మల్లికార్జున ఖర్గే పుట్టిన రోజు ఈ ఏడాదే రాలేదు. ఆయన ఎనభై ఏళ్ళకు పైబడిన కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు. మరి ఇన్ని పుట్టిన రోజులూ లేని ట్వీట్ ఇపుడే విజయసాయిరెడ్డి చేయడం వెనక ఏమి ఉంటుంది అన్నదే రాజకీయంగా చర్చగా ఉంది. ఆయనకు బీజేపీ పెద్దల నుంచి పెద్దగా స్పందనలు లేకపోవడంతో రూట్ ఏమైనా మార్చి కొత్త పాలిటిక్స్ కి తెర తీస్తున్నారా అన్న చర్చ అయితే సాగుతోంది.దేశంలో కాంగ్రెస్ ఇపుడిపుడే పుంజుకుంటోంది. 2024 ఎన్నికల్లో బీజేపీకి సొంతంగా మెజారిటీ రాలేదు. మరో నాలుగేళ్ళ తర్వాత జరిగే ఎన్నికల్లో మరింతగా యాంటీ ఇంకెంబెన్సీ రావడం తథ్యం. మరి అదే కనుక జరిగితే కాంగ్రెస్ కి మరింత అడ్వాంటేజ్ అని అంటున్నారు. ఒక్కసారి కనుక కాంగ్రెస్ జాతీయ స్థాయిలో పుంజుకుంటే ఏపీలో కూడా పొలిటికల్ సీన్ మారుతుంది అన్నది కూడా ఉంది. మరి రాజకీయ వ్యూహకర్త అయిన సాయిరెడ్డి ఇవన్నీ ముందే ఊహించి హస్తంతో చెలిమికేనా ఈ ట్వీట్ వేశారు అన్నది చర్చగా ఉందిట.

# ఇంత సన్నగా మారిపోయావేంటి బ్రో.. 2 నెలల్లో 17 కేజీలు తగ్గిన సర్ఫరాజ్





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా యువ క్రికెటర్ సర్ఫరాజ్ ఖాన్ కు ప్రస్తుతం జరుగుతున్న ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్ లో చోటు దక్కలేదు. కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి సీనియర్ క్రికెటర్లు టెస్ట్ ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించినా.. కనీసం టీమిండియా స్క్వాడ్ లో కూడ సర్ఫరాజ్ స్థానం లేకపోవడం విచారకరం. సర్ఫరాజ్ ఈ సిరీస్ లో చోటు దక్కించుకోకపోయినా తన ఫిట్ నెస్ పై ఫోకస్ చేశాడు. కఠిన డైట్ చేస్తూ కేవలం రెండు నెలల్లోనే 17 కిలోల శరీర బరువు తగ్గి స్లిమ్ అండ్ ట్రిమ్ లుక్ తో కనిపించి ఆశ్చర్యానికి గురి చేశాడు. సోషల్ మీడియాలో షేర్ చేసిన చిత్రంలో సన్నగా కనిపిస్తూ వైరల్ గా మారుతున్నాడు.

రంజీ ట్రోఫీకి నెలకు ముందు సర్ఫరాజ్ ఈ లుక్ లో కనిపించి హాట్ టాపిక్ గా మారాడు. రెండు నెలల క్రితం ఇంగ్లాండ్ తో సిరీస్ కు ముందు 10 ఈ ముంబై బ్యాటర్ కఠినమైన డైట్ ప్లాన్ చేసి 10 కిలోల బరువు తగ్గాడు. తర్వాత రెండు నెలలో మరో 17 కేజీలు తగ్గడం విశేషం. అతను ఫిట్ గా ఉండటానికి ఉడికించిన కూరగాయలు తినడంతో పాటు చికెన్ పూర్తిగా మానేసి ఫిట్ నెస్ పై ఫోకస్ చేశాడు. ఫిట్ నెస్ తో పాటు నెట్స్ లో తీవ్రంగా శ్రమిస్తున్నాడు. రోజుకు రెండు పూటలా ప్రాక్టీస్ చేస్తున్నాడు. సర్ఫరాజ్ డెడికేషన్ పట్ల ప్రశంసల వర్షం కురుస్తుంది. సోషల్ మీడియాలో నెటిజన్స్ తో పాటు మాజీలు ఈ ముంబై క్రికెటర్ ను తెగ పొగిడేస్తున్నారు. సర్ఫరాజ్ తన చివరి టెస్టును గత ఏడాది డిసెంబర్‌లో ఆస్ట్రేలియా ప్రైమ్ మినిస్టర్ XIతో ఆడాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో సర్ఫరాజ్ ఎంపికైనా ఒక్క మ్యాచ్ లో కూడా ఆడే అవకాశం రాలేదు. దీనికి తోడు గాయం కారణంగా 2024-25 రంజీ ట్రోఫీకి దూరమయ్యాడు. 2024 ఫిబ్రవరి 15 రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియంలో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో సర్ఫరాజ్ తన టెస్ట్ అరంగేట్రం చేశాడు. తొలి మ్యాచ్ లోనే రెండు ఇన్నింగ్స్ ల్లో హాఫ్ సెంచరీలు చేసి సత్తా చాటాడు. ఓవరాల్ గా ఆరు టెస్టుల్లో ఇండియా తరపున 371 పరుగులు చేశాడు.

# ఆమ్లా ఆల్‌టైం బెస్ట్ బ్యాటర్స్ వీరే.. ఆరుగురిలోనూ సచిన్ పేరు లేదు



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికా వెటరన్ బ్యాట్స్‌మన్ హషీమ్ ఆమ్లా ఇంటర్నేషనల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి ఆరు సంవత్సరాలు అయింది. ఫార్మాట్ ఏదైనా నిలకడకు మారు పేరుగా నిలిచాడు. ఫార్మాట్ కు తగ్గట్టు టెక్నిక్ మార్చుకొని జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అంతర్జాతీయ క్రికెట్ లో అన్ని ఫార్మాట్ 18000 పైగా పరుగులు చేసిన ఈ సౌతాఫ్రికా మాజీ ఓపెనర్.. ప్రస్తుతం వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2025 టోర్నీ ఆడుతున్నాడు. శనివారం ( జూలై 19) వెస్టిండీస్ ఛాంపియన్స్‌తో జరిగిన మ్యాచ్ లో ఆడిన ఆమ్లా..18 బంతుల్లో 15 పరుగులు చేశాడు. అతను తదుపరి మ్యాచ్‌లో జూలై 22న నార్తాంప్టన్‌లో ఇండియా ఛాంపియన్స్‌తో ఆడనున్నాడు. వెస్టిండీస్ ఛాంపియన్స్‌తో మ్యాచ్ ముగిసిన తర్వాత స్టార్ స్పోర్ట్స్ కోసం షెఫాలి బగ్గాతో జరిగిన సంభాషణలో ఆమ్లాను వరల్డ్ లో ముగ్గురు బెస్ట్ బ్యాటర్లను ఎంచుకోవాలని అడిగారు. ఆమ్లా మాట్లాడుతూ ఇది చాలా కష్టమైందని చెప్పాడు. చాలా సంవత్సరాలుగా నేను ఆరాధించే గొప్ప వ్యక్తుల్లో బ్రియాన్ లారా, స్టీవ్ వా, జాక్వెస్ కలిస్ నా ఫేవరేట్స్. వీరు ముగ్గురు కాకుండా విరాట్ కోహ్లీ, ఏబీ డివిలియర్స్, లెజెండరీ సర్ వివియన్ రిచర్డ్స్‌లను కూడా ప్రముఖ పేర్లుగా చెప్పుకొచ్చాడు. ఆమ్లా చెప్పిన పేర్లలో బ్యాటింగ్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరు లేకపోవడం చాలా మందికి ఆశ్చర్యానికి గురి చేసింది.

42 ఏళ్ల ఆమ్లా 15 ఏళ్ల ఇంటర్నేషనల్ కెరీర్‌లో అన్ని ఫార్మాట్‌ల్లో కలిపి349 మ్యాచ్‌లాడి 18000 పైచిలుకు పరుగులు చేశాడు. ఇందులో 55 సెంచరీలు, 88 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 181 వన్డేల్లో 8113 పరుగులు చేశాడు. వీటిలో 27 సెంచరీలు, 39 హాఫ్ సెంచరీలున్నాయి. 124 టెస్టులు ఆడిన ఆమ్లా 9282 పరుగులు చేశాడు. ఇందులో 28 సెంచరీలుండగా, 41 హాఫ్ సెంచరీలున్నాయి. సౌతాఫ్రికా తరపున అత్యధిక టెస్టు పరుగులు చేసిన రెండో ఆటగాడు హాషీమ్ ఆమ్లా నిలిచాడు. ముందుగా జాక్వెస్ కలిస్ ఉన్నాడు. 2012లో ది ఓవల్‌లో ఇంగ్లండ్‌పై ఆమ్లా చేసిన 311పరుగులు అతని కెరీర్ లో అత్యుత్తమమైనది. ఇక 44 టీ20ల్లో ఆమ్లా 8 హాఫ్ సెంచరీలతో 1277 రన్స్ చేశాడు.

# మనం మనుషులం.. అసూయ కలగడం సహజం: హర్భజన్ సింగ్ సూటి ప్రశ్నకు అశ్విన్ రిప్లై






**హైదరాబాద్ పెన్ పవర్:** స్పిన్ దిగ్గజాలు రవిచంద్రన్ అశ్విన్, హర్భజన్ సింగ్ భారత క్రికెట్ చరిత్రలో తమదైన ముద్ర వేశారు. ముఖ్యంగా టెస్టుల్లో వీరు టీమిండియాకు వెన్నుముకల నిలిచారు. అనీల్ కుంబ్లే తర్వాత గొప్ప స్పిన్నర్లుగా నిలిచారు. హర్భజన్ 103 టెస్టులు ఆడి 32.46 సగటుతో 417 వికెట్లు పడగొట్టాడు. వీటిలో 25 ఐదు వికెట్లు.. ఐదు సార్లు టెస్ట్ మ్యాచ్ ఇన్నింగ్స్ లో పది వికెట్ల ఘనతలు ఉన్నాయి. మరోవైపు అశ్విన్ 106 టెస్టుల్లో 24 యావరేజ్ తో 537 వికెట్లు పడగొట్టాడు. వీటిలో 37 సార్లు ఐదు వికెట్లు.. ఎనిమిది సార్లు పది వికెట్ల ఘనతలు ఉన్నాయి. వీరిద్దరూ అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించారు. అశ్విన్, హర్భజన్ సింగ్ తమ మధ్య గతంలో విభేదాలు ఉన్నట్టు వార్తలు వచ్చాయి. అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్ లో ఎంట్రీ ఇచ్చిన తర్వాత హర్భజన్ సింగ్ కు కాంపిటీషన్ గా మారాడు. అశ్విన్ అద్భుత బౌలింగ్ కారణంగానేహర్భజన్ కు భారత జట్టులో స్థానం పోయిందనే పుకార్లు ఉన్నాయి. వీరిద్దరి మధ్య ఉన్న విబేధాల గురించి వస్తున్న పుకార్ల గురించి ఎట్టకేలకు మౌనం వీడారు. ఆష్‌తో కలిసి కుట్టి స్టోరీస్ సీజన్ 3 కోసం విడుదల చేసిన టీజర్‌లో అశ్విన్, హర్భజన్ ఇద్దరూ కలిసి తమపై వచ్చిన ఊహాగానాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా హర్భజన్ బహిరంగంగా అడిగిన ఒక ప్రశ్న వైరల్ గా మారుతోంది. హర్భజన్ మాట్లాడుతూ.. "నేను నిన్ను చూసి అసూయపడుతున్నానని నువ్వు నమ్ముతావా? నువ్వు ఈరోజు నాతో ఇక్కడ ఉన్నావు. మనం చాలాసేపు మాట్లాడాము. నేను అలా భావించే వ్యక్తినని నువ్వు నిజంగా అనుకుంటున్నావా?" అని అడిగాడు. దానికి అశ్విన్ సానుకూలంగా స్పందించాడు. " మీరు ఎప్పుడైనా అసూయపడినా, అందులో అర్థం ఉంది. ఇది మనం అర్థం చేసుకోవాలి. అదే నా ఉద్దేశ్యం. నేను దానిని ఎప్పుడూ ప్రతికూలంగా తీసుకోను. ఎందుకంటే మనమందరం మనుషులమే. అలాంటి భావాలు తలెత్తడం సహజం." అని అశ్విన్ బదులిచ్చాడు. వాషింగ్టన్ సుందర్‌ను ప్లేయింగ్ XIలో తన కంటే ముందుగా ఎంపిక చేస్తున్నందున.. రిటైర్మెంట్ నిర్ణయించుకున్నాననే సూచనను అశ్విన్ తిరస్కరించాడు . "నేను వాషింగ్టన్ సుందర్ వల్లే రిటైర్ అయ్యానని కొందరు అనుకుంటున్నారు. అతను ఇప్పుడు వెలుగులోకి వచ్చాడు. కానీ ఇదంతా ఇతరులు చూసే విధానంలో ఉంటుంది". అని అశ్విన్ ఈ సందర్భంగా తెలిపాడు.

# డేంజర్ లో శ్రీలీల కెరీర్..?



ధమాకా బ్యూటీ శ్రీలీల కెరీర్ డేంజర్ జోన్ లో ఉందా అంటే అవుననే చెప్పాలి. ఎందుకంటే శ్రీలీల సినిమాలు మొదలో సక్సెస్ అందుకున్నాయి కానీ రాను రాను ఆమె సినిమాలు బాక్సాఫీస్ దగ్గర మంచి ఫలితాలు ఇవ్వట్లేదు. తన డాన్స్ ఎనర్జీతో మెప్పిస్తున్నా కూడా ఎందుకో శ్రీలీల సినిమాలు సూపర్ హిట్ అవ్వట్లేదు. శ్రీలీల రీసెంట్ గా జూనియర్ సినిమాతో వచ్చింది. ఆ సినిమాలో కిరీటికి జతగా నటించింది శ్రీలీల. వైరల్ వయ్యారి సాంగ్ తో జూనియర్ సినిమా చూసేందుకు బజ్ తెచ్చినా కూడా సినిమా మాత్రం మొదటి షో నుంచే రొటీన్ సినిమా అనే టాక్ తెచ్చుకుంది. ఐతే ఈ సినిమాలో శ్రీలీల రోల్ కేవలం డాన్స్ ల వరకే అనేలా ఉంది. శ్రీలీల సినిమాలో ఉంటే సాంగ్స్ సూపర్ హిట్.. డాన్స్ లు దద్దరిల్లిపోతాయి. కానీ సినిమాల్లో మాత్రం అంత స్టఫ్ ఉండట్లేదు.

గుంటూరు కారం సినిమా తర్వాత శ్రీలీల పెద్దగా సినిమా ఆఫర్లు అందుకోలేదు. వరుస ఫ్లాపులు ఆమె కెరీర్ ని రిస్క్ లో పడేస్తున్నాయి. కేవలం డాన్స్ లు, సినిమాకు ఉపయోగపడని సీన్స్ ఉన్నంత మాత్రాన హీరోయిన్ కి క్రేజ్ వస్తుందని చెప్పడం కష్టం. మరి శ్రీలీల ఎందుకు స్టోరీ సెలక్షన్ లో అంత తొందరపడుతుందని అనుకుంటున్నారు. కేవలం రెమ్యునరేషన్ ల కోసమే అయితే ఇలానే కెరీర్ మూడు నాళ్ల ముచ్చట అవుతుంది. అలా కాకుండా కాస్త కథాబలం ఉన్న సినిమాలు, పాత్రలు చేస్తేనే శ్రీలీల కొన్నాళ్లు సినిమాలు చేయగలుగుతుంది. జూనియర్ శ్రీలీల ఫాలోవర్స్ ని కూడా డిజప్పాయింట్ చేసింది. ఇక అమ్మడు ప్రస్తుతం మాస్ మహారాజ్ తో మాస్ జాతర సినిమా చేస్తుంది. ఆ సినిమాతో అయినా హిట్ కొడుతుందేమో చూడాలి. ఇదే కాదు శ్రీలీల పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో కూడా నటిస్తుంది. హరీష్ శంకర్ డైరెక్షన్ లో వస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా పై కూడా భారీ అంచనాలు ఉన్నాయి. అది ఎలాగు పవర్ స్టార్ సినిమా కాబట్టి దాని గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. శ్రీలీలను మళ్లీ సరైన ట్రాక్ లో పెట్టే బాధ్యత రవితేజ, పవన్ కళ్యాణ్ సినిమాలు తీసుకున్నాయి. ఆ రెండు సినిమాలు సక్సెస్ అయితే మళ్లీ శ్రీలీల తెలుగులో దూకుడు పెంచే అవకాశం ఉంటుంది.



**తమన్నా భాటియా గ్లామర్‌ని పునర్నిర్వచించింది**



**మేఘ చంద్ర పాత్రలో కోమలీ ప్రసాద్ యొక్క స్టైలిష్ అవతార్‌లు తప్పవు**

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com